
**S.Ch.V.P.M.R.Govt Degree College**
Ganapavaram Eluru District, A.P. 534198 &
**DRG Govt. Degree College**
Tadepalligudem West Godavari Dt,AP PIN-534166

# తొలకరి




**Date of Birth:** 11 November, 1888
**Date of Death:** 22nd February, 1958

## College E-magazine

### November– 2022

# Cheif Editors

## Dr.P.Nirmala Kumari

## Dr.M.Syam Bab

# Editors

## Dr.G.Venkata Ramana

## Dr.S.Goplaiah

# Sub Editors

Peethala Satya
Alekhya
Sumathi
Angel
Kirla Pallavi
Kakanjali
SharonKeerthana
Dayamani
Jyothi
Maheswari
Renuka
Hemalatha
Vijaya Jyothi
KanaKanjali
Jyotshnasri
Siri
Harika
Ch.Vijaya Jyothi

# సృజనాత్మక వాహిక

మనము సాధారణముగా విద్యార్థులకు ఏమీ తెలియదులే,వారికి ఆసక్తి ఉండదులే అని ప్రకటనలు చేసేస్తూ ఉంటాము. పిల్లలకు ఓ జీవితం ఉంటుంది.వాళ్ళు కూడా బతుకును గమనిస్తూ ఉంటారు. అప్పుడప్పుడు తమలోకి తాము చూసుకుంటారు.ఏదో ఒక క్షణం అన్వేషణలోకి వెళ్తారు.అటువంటి క్షణాలను కల్పించాల్సిన బాధ్యత మన అధ్యాపకులదే.అందుకనే మేము మా విద్యార్థులచేత ఆత్మకథల్ని రాయిస్తున్నాము. అందుకే ఈ సంచికలో మీకు అలాంటి రచనలు కనిపిస్తూ ఉన్నాయ్.

ఈ నెల ధనసురేఖ తన బాల్య కాలపు మధురానుభూతుల్నితీపి అనుభవాల్ని రాసింది. ఈ తొలకరిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్థూల పరిచయం, ఓ కవిత, నాలుగు విమర్శా వ్యాసాలను తీసుకొచ్చే ప్రయత్నం చేశాము.

తొలకరి చినుకుల సందడి

యువ భావాల అలజడి

వాసంత సమీరాల సందడి

ఇది యువస్వరాల వేదిక

సాహితీ భావాల వీచిక

కథల కేరింతల కేళిక

చక్కని సృజనాత్మక వాహిక

ఇది కొత్త అక్షరాలకు పునాది

ఉత్సాహ ఉద్వేగాల ఉగాది

ఈ తెలుగు లోగిలికి

పదాల తో ఊరేగే

హృదయాలకు స్వాగతం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలలో పని చేస్తున్న అధ్యాపకులు తమ విద్యార్థులను ప్రోత్సహించి, వారి చేత రచనలు చేయిస్తారని కోరుకుంటూ,మీ కళాశాలలోని పిల్లలకు కూడా ఇలాంటిదో ప్రయత్నం జరుగుతూ ఉందని తెలియజేస్తారని ఆశిస్తున్నాము.

–సంపాదకులు

# విషయ సూచిక

కవరు పేజీ 1

ఎడిటోరియల్ బోర్డు 2

సృజనాత్మక వాహిక 3

విషయ సూచిక 4

**మహనీయుని జీవితం** 5

భారత దార్శనికుడు – మౌలానా అబుల్ కలాం ఆజాద్

వై.హారిక II B.Sc (MPCS)GDC గణపవరం ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ –534198

**ఆత్మకథ** 7

నేను లోపల ఎలా ఉంటానంటే?

ఎన్ ధన సురేఖ IIB.Sc(MPCS)GDC గణపవరం,

ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ –534198

**కవిత**

కవిత రాస్తున్నప్పుడు అప్పల నాయుడు 14

పార్వతీ పురం, మన్యం జిల్లా,ఆంధ్ర ప్రదేశ్.

**వ్యాసాలు**

సంచలనాత్మక చలనం, చైతన్యం కలిగించే చలం కథలు 15

అలేఖ్యB.Sc(BZC)రెండవ సంవత్సరం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,

ఏలూరు జిల్లా,ఆంధ్ర ప్రదేశ్.534198

ఆధునిక తెలుగు సాహిత్యంలో గిరిజన, సంచార జాతులు సాహిత్య, సాంస్కృతిక అధ్యయనం 19

డా ||విజయ్ ధీరావత్ హైద్రాబాద్ విశ్వ విద్యాలయం

స్త్రీవాదాన్ని సమున్నత శిఖరాలెక్కించిన ఓల్గా విముక్త కథలు –పరిచయం 24

Ch.షారోను కీర్తన II B.Com (CA) GDC గణపవరం,

ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ –534198

ఆధునిక సాహిత్యంలో కరువు–ఒక పరిశీలన 31

తెలుగు శాఖాధ్యక్షులు GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ –534198

# భారత దార్శనికుడు - మౌలానా అబుల్ కలాం ఆజాద్

**వై.హారిక II B.Sc (MPCS)**
**GDC** గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ **–534198**

**మౌలానా అబుల్ కలాం ఆజాద్** (1888 నవంబరు 11 – 1958 ఫిబ్రవరి 22) (Bengali: আবুল কালাম মুহিয়ুদ্দিন আহমেদ আজাদ, ఉర్దూ: ابو الکلام آزاد ) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, **మౌలానా అబుల్ కలాం ఆజాద్**. అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుదీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. అతనుప్రఖ్యాతపండితుడు,కవి.మౌలానాఅబుల్కలాంఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు.భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు

**బాల్యం, విద్య** : మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు.

1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట ★అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత ★తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు.ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు..

**యువకుడుగా జీవిత గమనం:** అతను జమాలుద్దిన్ ఆఫ్ఘానీ పాన్–ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవాడు. పాన్–ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు.ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్, సయీద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నారు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి.

విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు

ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు

1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్– హిలాల్"ను భావిస్తుంది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.

ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్బందించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. ఖలీఫా ఉద్యమం ప్రధాన లక్ష్యం ఖలీఫాను తిరిగి టర్కీ రాజుగా ప్రకటించడం.

**జాతీయ కాంగ్రెసులో చేరిక:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు.ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు.అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలిసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని విపరీతంగా బాధించింది.

**జైలు జీవితం:** మౌలానా ఆజాద్ గాంధీజీ ★ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు.ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.

**మరణం** 1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు.

**గౌరవాలు బిరుదులు :**

గాంధీజీ ఇతడిని *భారత ప్లాటో* అని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు.భారత ప్రభుత్వం మరణానంతరం (1888–1958) 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఇతడి జన్మదినం నవంబరు 11 ను **జాతీయ విద్యా దినోత్సవం** గా జరుపుకుంటారు.

**రచనలు**

తర్జుమానుల్ ఖురాన్ (ఖురాన్ అనువాదం)

"అల్–హిలాల్" , "అల్–బలాగ్" అనే పత్రికలు స్థాపించాడు. గుబార్–ఎ–ఖాతిర్ , ఇండియా విన్స్ ఫ్రీడమ్అనే పుస్తకాలను రాశాడు .

***భారత దేశంలో ఐఐటి లని , CSIR లను స్తాపించిన ఘనత ఒక్క అబ్దుల్ కలామ్ ఆజాద్ కే దక్కుతుంది.***

# నేను లోపల ఎలా ఉంటానంటే?

ఎన్ ధన సురేఖ IIB.Sc(MPCS)

GDC గణపవరం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198

**నేను రాసింది సార్ చదవకపోతే బాగున్ను:**

ఆరోజు అట్లతద్ది అందరూ అట్లు వేసుకుని సరదాగా గడుపుతున్నారు. కొంతమంది ఊయల ఊగుతున్నారు. అప్పుడే ఒక అమ్మాయికి నొప్పులు మొదలయ్యాయి. త్వరగా ఆటో మాట్లాడుకుని తనని గూడెం తీసుకెళ్లారు. పాపం ఆ అమ్మాయి నొప్పిని భరించలేక పోతుంది. ఇంతకీ మీకు ఒక సందేహం రావచ్చు నొప్పులు ఎందుకు వస్తున్నాయని. ఎందుకంటే ఆ అమ్మాయి గర్భవతి.కొన్ని గంటల తర్వాతకుయమ్ కుయమ్అని ఒకటే ఏడుపు. ఇంతకీ ఎవరిది ఆ ఏడుపు. ఒక చిచ్చరపిడుగుది. బాగా ఏడుస్తున్నది. ఇంతకూ ఎవరని చూస్తే అది నేనే. హహహ! ఆ చిచ్చరపిడుగు ఎవరి దగ్గర ఉండట్లేదు. ఒకటే ఏడుపు. వాళ్ళ అమ్మ దగ్గర మాత్రం హాయిగా పడుకుంది .ఆ పిడుగు పేరు ధన సురేఖ.

**కొన్ని రోజుల తర్వాత :**

అది 21 వ రోజు హిందూ సంప్రదాయాల ప్రకారం పుట్టిన 21 రోజులకు ఉయ్యాల వేడుక చేయాలి. అలాగే ఆబుడ్డదానికి ఫంక్షన్ చేశారు. ఆ చిచ్చరపిడుగు అందరి దగ్గరికి వెళ్లి పోతుంది. నవ్వుతుంది. అలా రోజులు పెరిగి పెరిగి నెలలు వచ్చాయి. తర్వాత పుట్టిన రోజు వేడుకను బాగా చేశారు. అప్పుడప్పుడే నడిచి నడవని నడకతో బుడిబుడిగా అడుగులు వేసి ముద్దుగా ఉంది. ఆడుకుంటుంది. అలా అలా కాలం గడుస్తుంది.

**కొన్ని సంవత్సరాల తరువాత :**

ఆ బుడ్డది స్కూల్ కి వెళ్తుంది. దానికి తోడు దాని ఫ్రెండ్స్ లక్ష్మీ అని ఇంకొక బుడ్డది. వీళ్లిద్దరూ కలిసి బడికి వెళ్లే వారు. చాలా బాగా ఆడుకొని పాడుకొని చదువుకునేవారు. వీళ్లది చిరకాల స్నేహం. అదేం విచిత్రమో తెలియదు కానీ నేను పుట్టిన అదే హాస్పిటల్ అదే గదిలో అదే బెడ్ మీద మా అమ్మకి బుడ్డి గాడు పుట్టాడు. వాడి పేరు జగదీష్. వాడే నా తమ్ముడు . ఇంకేముంది.ముగ్గురం కలిసి బడికి వెళ్ళే వాళ్ళం. ముగ్గురం కలిసి బడికి నామం పెట్టేవాళ్ళం. ఎక్కడికి వెళ్ళినా మేము ముగ్గురమే. ఎక్కడికి వెళ్ళినా మేమే ఉండేవాళ్లం.

మేము చాలా బాగా ఆడుకునేవాళ్లం. తిట్టుకునే వాళ్ళం. మళ్ళీ వెంటనే కలిసి పోయే వాళ్ళం. గురుగులు ఆట ఆడటంలో నెం 1 అంటే నేనే అనేవారు. బొమ్మలాట ఆడటంలో నాకు నేనే సాటి. నాకు ఎవరూ లేరు పోటీ అనేట్టు ఆడేదాన్ని.

తరువాత వేసవి కాలం సెలవలు. మా నానమ్మ ఊరు తీసుకెళ్లేది. అక్కడే సెలవులు బాగా గడిపేదాన్ని. అది ఎక్కడ అంటే కృష్ణా జిల్లా లోని నూజివీడు దగ్గర చిన్న పల్లెటూరు. అక్కడ చాలా ప్రశాంతంగా ఉంటుంది. అన్ని కొండలు, తోటలు చాలా సరదాగా ఉంటుంది.స్వచ్ఛమైన పల్లెటూరు. చాలా చక్కగా ఆడుకునేదాన్ని. అక్కడ నాకు చాలా మంది స్నేహితులు ఉండేవారు. వాళ్లతో కలిసి తోటల్లోకి వెళ్లి కోతికొమ్మచ్చి ఆడుకునేదాన్ని. అప్పుడు రోజు ఎలా అయిపోతుందో తెలిసేది కాదు.

నేను, తమ్ముడు, బావ,అరుణ,మౌనిక అడవి చేనుకు వెళ్లేవాళ్లం. నాన్నమ్మ కూడా మాతో వంట వండి క్యారేజీ తీసుకొచ్చేది. రోజంతా ఆ మామిడి తోటలో ఆడుకునే వాళ్ళం. కానీ నాకు చాలా భయం వేసేది. ఎటుచూసినా తెలీదు.ఇంకా చీకటి పడుతుంది. ఇంటికి బయలుదేరేవాళ్ళం. రోజంతా ఆడి కలిసిపోయాం తిని పడుకున్నాం ఇంతలో ఆటో శబ్దం వచ్చింది అని చూస్తే మావయ్య స్వీట్ తెచ్చి అలిసిపోయి పడుకొని ఉన్నా నన్ను అమ్మ అని లేపి

పెట్టేవాడు మా మామయ్యకు నేనంటే చాలా ఇష్టం. ఎందుకంటే మా అత్త లేదు నాకు మా అత్త పేరు కలిసేటట్టు పెట్టారు. నేను మా అత్తలా ఉంటానట. అలా అలా సెలవలు గడిచిపోయేవి.

ఇక ఇంటి దగ్గర నుంచి ఫోన్ వచ్చేది. ఎవరని చూస్తే అమ్మ. ఏంటి చిన్ని ఏం చేస్తున్నావు? తిరుగుతున్నావా ఎండలో బాగా? అని అడిగేది. లేదమ్మ అని నేను అబద్ధం చెప్పినా వినేది కాదు. సెలవులు అయిపోయాయి కదా ఎప్పుడు వస్తున్నారని అడిగేది. అంతలో ఫోన్ నాకు ఇవి అనే మావయ్య తీసుకుని వచ్చిద్దిలే . నాలుగు రోజుల తర్వాత అని చెప్పేవాడు.

ఇంకా ఇంటికి వెళ్లి పోయే వాళ్ళం మళ్లీ స్కూల్ కి వెళ్ళే వాళ్ళం వేరే స్కూల్కి మార్చారు నన్ను తమ్ముడిని సి లక్ష్మీ నా కంటే ఒక క్లాస్ జంప్ చేసింది అది అప్పుడు 3rdక్లాస్ నేను 2nd క్లాస్ మాథ్స్1st క్లాస్ అప్పట్లో మా అమ్మ నాకు పువ్వులు బాగా ఎక్కువ పెట్టేదిపూలులేనిదే బడికి పంపేది కాదు రోజు మానకుండా పెట్టేది అది గమనించిన మా సార్ **నరసింహమూర్తి** గారు ఏంటి దన సురేఖ పూలు బాగా పెడుతున్నావు అని అడిగారు మా పూల తోట ఉంది సార్ మా అమ్మకి పూలు అంటే చాలా ఇష్టం అని చెప్పాను నేను నాన్నమ్మ దగ్గర పడుకునే దాన్ని నేను నానమ్మ బావ గదిలో పాడుకొనేవాళ్లము నాకు మా బావకి అస్సలు పడేది కాదు తిట్టుకునే వాళ్ళం, కొట్టు కునేవాళ్ళం, అస్సలు పడేది కాదు మా ఇద్దరికీ.

నేను లక్ష్మీ తమ్ముడు కలిసే స్కూల్ కి వెళ్ళే వాళ్ళం అప్పుడు నేనే లీడర్ మా స్కూల్కి అందరినీ కంట్రోల్ చేసేదాన్ని అప్పుడు నాకు ఒక బెస్ట్ ఫ్రెండ్ ఉండేది కుమారి అది నేను బాగా ఆడుకునే వాళ్ళం నాకు నరసింహ మూర్తి సార్ అంటే చాలా ఇష్టం అయినా ఏం చెప్పినా చేసే దాన్ని బాగా చదువుకునేవాళ్ళం తర్వాత మేరీ అనే ఇంకొక అమ్మాయి నాతో బాగా కలిసిపోయింది మేము బాగా ఫ్రెండ్స్ అయిపోయాం. మేము కలిసి ఉంటే చూడలేక ప్రసన్న హేమ కలిసిపోయారు. మమ్మల్ని విడదీయడానికి చూసేవారు. కానీ మేము విడి పోయే వాళ్ళం కాదు. కానీ కొంతకాలానికి విడిపోయాము. నేను హేమ ఒకటిప్రసన్న మేరీ ఒకటిక్లాస్ఎగ్గొట్టి గ్రౌండ్లో తిరిగేవాళ్ళం. గురుగులు ఆట ఎక్కువ ఆడుకునేవాళ్లం. మేడమ్ కి దొరికే వాళ్ళమే కాదు చాలా బాగా ఆడుకునే వాళ్ళు. లంచ్ బ్రేక్ లో స్కూల్లోనే త్వరగా తిని నేను ప్రసన్నమేరీ హేమ మా ఇంటికి వెళ్లేవాళ్లం.

మా అమ్మ మా నలుగురికి ఏదో ఒకటి పెట్టేది ఇంకా చూడు తినేసిపరుగులుతీసేవాళ్ళం మేము నలుగురు బాగా కలిసి పోయే వాళ్ళం అన్ని విషయాలు షేర్ చేసుకునే వాళ్ళం అలా అలా మేము ఫిఫ్త్ క్లాస్ లో కి వచ్చేసాం నేను అందరితో బాగా కలిసి పోయే దాన్ని నేను హిమజతో,నాగ తో, పూజిత,అవశ్య, కుమారి,సునీత, నిత్య, రాము, అంజి,పవన్, నాగరాజు, పవన్ మేము అందరం బాగా కలిసి పోయే వాళ్ళం నాగరాజు మా క్లాస్ టాపర్ అసలు చాలా సైలెంట్ ఇంకా తర్వాత అవశ్య కుమారి సెకండ్ ఇంకా నేను రాము థర్డ్అలా వచ్చేవాళ్ళం మా నరసింహ మూర్తి సార్ అంటే నాకు చాలా ఇష్టం చాలా మంచి వారు చాలా చక్కగా అన్ని చెబుతారు చాలా బాగా మాట్లాడతారు ఆయనకు నా కళ్ళు అంటే చాలా ఇష్టం నన్ను బాగా చూసుకునే వారు ఆయనంటే ఇష్టం లేని వారంటూ ఎవరూ ఉండరు ఇంకా ప్రిన్సిపల్ సార్ గోవర్ధన్ రావు గారు మాకు తెలుగు చెప్పేవారు ఆయన మాకు క్లాస్ చెప్తుంటే ఆయనకు ఫోన్ వచ్చింది రింగ్టోన్ నేను ఇంకా మర్చిపోలేదు అసలు మర్చిపోలేను అలా ఎలిమెంటరీ స్కూల్ జరిగింది

**హైస్కూల్ జీవితం:**

అప్పుడే నేను 6thక్లాస్ జాయిన్ అవ్వడానికి మా అమ్మని తీసుకుని వెళ్లాను. జాయిన్ అయ్యాక ప్రిన్సిపల్ సార్ నన్ను ఇంటర్వ్యూ చేశారు. ఇంకా వెజిటేబుల్ స్పెల్లింగ్ అడిగారు నేను వెంటనే చెప్పాను.

ఇంకా హై స్కూల్ కి వెళ్ళటానికి సైకిల్ కొన్నారు. ఆ సైకిల్ మీద వెళ్లేదాన్ని అక్కడ అంతగా ఎవరూ తెలీదు. ఇంకా లాస్ట్ బెంచ్ లో నేను మేరీ కూర్చునేవాళ్ళం. హై స్కూల్ సార్ చాలా స్ట్రిక్ట్గా ఉండేవారు. ప్రతి వెంకి లీడర్ ని పెట్టేవారు దానికి సార్ ఒక అమ్మాయిని అడిగారు. ఆ అమ్మాయి పేరు దీపిక తనకి బాగా చదువుతానని గర్వం. తను చెప్పిందే చేయాలి. లేకపోతే పగ తీర్చుకుంది. ఇంకా ఆగస్య దీపిక బాగా క్లాస్ అయ్యారు. పాపం కుమారి విడిపోయింది. దీపిక విడకొట్టేసింది. ఇంకా కొత్త ఫ్రెండ్స్ వచ్చారు. నాకు శిరీష చాందిని పెశ్రీత అని సార్ తో అంత టచ్ కాదు.

నాకు హైస్కూల్లో అంటేనే చాలా భయం. అలా అలా ఒక సంవత్సరం గడిచిపోయింది. మాకు ఒక మేడం ఉండేది. దానికి చాలా పొగరు. ఒక పువ్వు పెట్టుకొని వద్దు గోళ్ల రంగు వేసుకుని వద్దు మాట్లాడనివ్వలేదు. మొత్తానికి నరకం చూపించేది. ఇంకా బయాలజీ సార్ రాంబాబు గారు అంటే అందరికీ ఇష్టం హైట్వైస్కూర్చోబెట్టే వారు. ఇంకా నేను మేరీ విడిపోయాం. ఇంకొక కొత్త ఫ్రెండ్ వచ్చారు. మేరీ దగ్గర కూర్చుందాం అని ఎంత ప్రయత్నించినా వీలుపడలేదు.

నేను ఫోర్త్ బెంచ్లో కూర్చొనే దాన్ని. నా పక్కన శాంతి భవాని పుష్ప కావ్య కూర్చునేవారు.వీళ్ళిద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్ కాకపోతే మాట్లాడుకోవడం లేదు. వీళ్ళకి గొడవ అయింది. చాందిని అనే వేరొక అమ్మాయి వల్ల. కానీ పాపం వాళ్ళని నేను కలిపాను. తర్వాత శాంతి భవాని నేను బాగా కలిసిపోయాం. నాతో మాట్లాడేది చాందిని. క్లాస్ లీడర్ తన ఇల్లు మా ఇంటి దగ్గరే. శాంతి భవాని నేను పుష్ప కావ్య ఉండేవాళ్ళం.

మేము బాగా అన్ని షేర్ చేసుకునే వాళ్ళం. శాంతి భవానికి నేను పుష్పకావ్యతో మాట్లాడితే వచ్చేది కాదు. మా ఇద్దరికీ గొడవ అయిపోయేది. దానికి కోపం వచ్చేది. నాకు చిరాకు వచ్చి నేను ఎవరితోనూ మాట్లాడేదాన్ని కాదు. శాంతి భవానికి నేను అంటే చాలా ఇష్టం. అందుకే నేను దానితో మాట్లాడకపోతే ఒక నోట్ బుక్ లో ప్లీజ్ సురేఖ నాతో మాట్లాడు.ఎందుకు దేవుడా మమ్మల్ని విడిచి చూస్తున్నావ్ అని రాసేది. డ్రిల్లువర్లోబాగా ఆడుకునే వాళ్ళం.

ఒకసారి కబడ్డీ ఆడుతుంటే కాలు బెణికింది. శాంతి భవాని చాలా ఏడ్చింది. నాకు కూడా ఏడుపు వచ్చింది. ఇంకా ఇంటికి కాల్ చేసి రమ్మని మేడం పంపించేసింది. అసలు 7th క్లాస్ లైఫ్ చాలా బెస్ట్ నాకు శాంతి భవాని అంటే చాలా ఇష్టం. అలా అలా సెవెంత్ క్లాస్ గెలిచింది. సెలవలు ఇచ్చారు. అప్పుడు అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళాం. అమ్మకి నేనంటే చాలా ఇష్టం. ఎందుకంటే అందరికంటే మేము చిన్న పిల్లలం.

నేను తమ్ముడు సంధ్యా మాధురి అక్క చిన్నారక్క సౌందర్య తీర్థంకి వెళ్ళే వాళ్ళం. ఐస్ క్రీమ్ తినేవాళ్ళం. నేను బాగా గురుగులు కొని దాన్ని మా అమ్మమ్మ ఊరు తీర్థమంటే చాలు అందరు వచ్చేసేవాళ్ళం. మా పెద్దమ్మలు,మావయ్య,అన్నయ్యలు,అక్కలు వదినలు అందరం కలిసి వెళ్ళేవాళ్ళం.చాలా సరదాగా తిరిగేవాళ్ళం అది'కొను' అని మా అమ్మను ఏడిపించే వాళ్ళం.

"తరువాత దసరా సెలవులకు హైదరాబాదు వెళ్లాం.అక్కడ చార్మినార్, గోల్కొండ చూశాం.చాలా బాగుంటాయి". అక్కడ బాగా ఎంజాయ్ చేసేవాళ్ళం. నేను లక్ష్మి అరుణ మౌనిక మా అత్త కలిసి పార్క్ కి వెళ్ళే వాళ్ళం.అక్కడ సినిమా హీరోయిన్స్ ని చూశాను.చాలా ఆశ్చర్యపోయాం.ట్రైన్లో ఒక అన్నయ్య పరిచయమయ్యాడు. చాలా మంచోడు.నాకు చాక్లెట్ కూడా ఇచ్చాడు.చెల్లి చెల్లి అని బాగా చూసుకున్నాడు.

తరువాత 8thclass లో నాగ నాకు బాగా ఫ్రెండ్ అయ్యింది. నాగకి నేనంటే చాలా ఇష్టం. ప్రణీత అంటే నాకు చాలా ఇష్టం. దానికి నేనంటే చాలా ఇష్టం. అందరం బాగా ఆడుకునే వాళ్లం.సెలవులు ఇస్తే మా అమ్మకు దొరికే

దాన్ని కాదు.ఆడుకుంటానికి వెళ్ళిపోయేదాన్ని. చాందినితో స్నేహం ఏర్పడింది. అది నేను చెరువు దగ్గరికి వెళ్లి ఆడుకోవటం అంటే శాంతిని చెరువును నాకు బాగా అలవాటు చేసింది. శాంతిని నేను బాగా క్లోజ్ అయ్యాము. డాన్స్ బాగా వేసేవాళ్ళం.పోటాపోటీగా వేసేవాళ్ళం.శ్యామల నేను నందిని పడవ మీద అడుక్కునే వాళ్ళం. రోజులు బాగా గడిచిపోయేవి. అలా క్లాసులో కూడా నేను చాందిని కలిసి కూర్చునే వాళ్ళం. బాగా ఆడుకునే వాళ్ళం. కబడ్డీ బాగా ఆడే వాళ్ళం.

నందిని నేను అపోజిట్ టీంగా ఉండేవాళ్ళం. గేమ్స్ కి నిడమర్రు వెళ్ళేవాళ్ళం. అక్కడ నిడమర్రు లో చాలా మంది ఫ్రెండ్స్ పరిచయం అయ్యారు. నా చిన్నప్పటి నుంచి నాతో చదివినా ఫ్రెండ్స్ తగిలారు. నేను వాళ్ళని గుర్తుపట్టలేదు. వాళ్లే నన్ను గుర్తుపట్టారు. నేను ఆరోజు అసలు మర్చిపోలేను. ఆ స్కూల్లో ఎన్నో గుర్తులు ఉన్నాయి. నేను ఎప్పటికీ మర్చిపోలేను. నేను చిన్నప్పటి నుంచి సెలవులకు ఊరు వెళ్ళేదాన్ని నన్ను మా నానమ్మ తీసుకుని వెళ్ళేది నన్ను బాగా చూసుకునేది. నేను ఏడిపించిన ఏమీ అనేది కాదు. అలా నేను ప్రతి ఊరు వెళ్లి పోయే దాన్ని. అన్ని చూసే దాన్ని నాకు అమ్మ నాన్న అంటే చాలా ఇష్టం ఎంతో గారాబంగా చూసుకునేవారు. ఒంటిపూట సెలవులు బాగుండేవి. చక్కగా పొద్దున్నే టిఫిన్ తీసుకుని వెళ్తాము. అక్కడ అందరం కలిసి వెళ్లి తినేవాళ్ళం. సైకిల్ పోటీలు పెట్టుకునే వాళ్ళం.

పరీక్షలకు సీనియర్ జూనియర్ ని కలిపి ఒక బెంచీలో కూర్చునేవాళ్ళం ఎవరైనా సీనియర్ అన్నయ్యలు చూసి రాసుకుంటే సార్ కి చెప్పేదాన్ని చాలా అల్లరి చేసే దాన్ని నా అందరికీ అడ్డు ఉండేది కాదు.

సీనియర్ అన్నయ్య వాళ్ల తో బాగా కలిసి పోయేదాన్ని అన్నయ్య పేరు సుబ్బు అన్నయ్య నేను బాగా తిట్టుకునే వాళ్ళం కలిసి పోయే వాళ్ళం అన్నయ్య నాకు తెలియని డౌట్స్ చెప్పేవాడు తరువాత రాము సార్ సోషల్ బాగా చెప్పేవారు ఆయన ఎన్నో తెలియని విషయాలు కూడా చెప్పేవారు.

ఇంకా స్కూల్వదలడం ఆలస్యం వదలగానే ఇంటికి పరుగులే పరుగులు.స్కూల్ లైఫ్ లో ఎన్నో మెమోరీస్ ఉంటాయి.దాన్ని అంత తేలికగా ఎవరూ మర్చిపోలేరు.తరువాత 8లో కొత్తగా కోమలి అనే అమ్మాయి జాయిన్ అయ్యింది. తనకి నాకు అస్సలు పడేది కాదు. మాకు ప్రేయర్ జరుగుతుంటే అందరూ జనగణమన పాడేవారు.తను మాత్రం నోరుమెదిపేది. నేను ఏంటి వాడకుండా ఆక్షన్ చేస్తున్నావ్ అని అడిగేదాన్ని.దానికి ఏం చెప్పాలో తెలిసేది కాదు. తన రైటింగ్ చాలా బాగుండేది. సైడ్ హెడ్డింగ్స్ అందరూ తనతోనే పట్టించుకునే వారు.

నేను కోమలిని ఇప్పుడు ఏదో ఒకటి అనేదాన్ని అతను ఎక్కువగా భయపడేది. ఒక రోజు తన ఇంటికి వెళ్దాం. అంటే చాలా బాగా కలిసిపోయారు. వాళ్ల అమ్మగారు బాగా మాట్లాడారు. తను మా ఇంటికి వచ్చేది. చాలా బాగా మాట్లాడాలి. నీతో గడిపిన కాలం అసలు మర్చిపోలేను.సెలవు ఇస్తే చాలు వాళ్ళ ఇంటికి వెళ్లి పోయేదాన్ని అక్కడే చదువుకుని అక్కడే తినేదాన్ని తరువాత మా ఇంటికి మళ్లీ ఇద్దరం వచ్చేవాళ్ళం. స్కూల్లో ఖాళీ అవర్స్ దొరికితే చాలు ఇద్దరం పక్కనే కూర్చుని సోది వేసుకునే వాళ్ళం.

తరువాత ఒక రోజు సార్ ప్రాజెక్ట్ వర్క్ ఇచ్చారు.ఆ ప్రాజెక్ట్సీ! నేను చాందిని దీపిక చేయాలి.ఇంక తప్పదు కదా! నేను చాందిని కలిసి దీపిక వాళ్ళ ఇంటికి వెళ్ళాము. ప్రాజెక్టు పూర్తి అయ్యేసరికి రాత్రి 8:30 పట్టింది.ఇంటికి బయలు దేరాం అంతా చీకటి రోడ్డు మీద అసలు ఎవరు లేరు.బాగా బీభత్సంగా చుట్టూ చీకటి సైకిల్ కదలట్లేదు భయం భయం ఇద్దరం తొక్కుతున్నాం.

నా సైకిల్ చైన్ ఎక్కడో పోతుందో అని చాలా భయం వేస్తుంది.కదలట్లేదు చాందిని ఏడుస్తుంది.నాకు భయం వేస్తుంది.అలా అలా మెల్లగా లైట్లు ఉన్న దగ్గర కి చేరుకున్నాం.ఆ రోజు చాలా భయపడ్డాను. జీవితం చాలా విచిత్రమైనది. ఆస్తమాను నా సైకిల్ చైన్ ఊడిపోయేది.కానీ ఆ టైంలో నా చైన్ కూడా లేదు . ఒకవేళ వుంటే నేను ఏమై పోయే దాన్నని తలుచుకుంటేనే చాలా భయం వస్తుంది.

ఇంకా మెల్లగా 9thలోకి వచ్చాము.మా డ్రిల్ మేడం మారిపోయింది.ఒక కొత్త డ్రిల్ సార్ వచ్చారు బాగా ఆడించేవారు. కోకో బాగా నేర్పించేవారు. మా క్లాస్ బాయ్స్ గర్ల్స్ కలిసి ఆడించేవారు.బాగా ఆడే వాళ్లనే ఆడించేవాడు.ఆడకపోతే నేర్పించేవాడు.ఒకసారి పెంటపాడు స్కూల్ కి తీసుకెళ్లారు.అక్కడ చాలా బాగుండేది.చాలా పెద్ద గ్రౌండ్ చాలా ఆటల పోటీలు జరుగుతున్నాయి. వెళ్లగానే ఐస్క్రీమ్ తిన్నా నేను నాగ శిరీష చాందిని కొల్లమ్మ ఇంకా జూనియర్స్ తర్వాత కబడ్డీలో దిగాం.చా! ఓడిపోయాం తర్వాత కోకో లో ఏమేమి ఫస్ట్ వచ్చా జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ రోజంతా అక్కడే ఆడిపాడి గడిపేశాం.

తరువాత ఇంటికి బయలుదేరాం.కొంచెం దూరం వచ్చాక చాందిని చెప్పులు మర్చిపోయింది.ఆటో ఆపండి అంది. వెంటనే ఆటో నుంచి దిగి పరిగెత్తుకుని వెళ్తుంటే నేను పాపం అది ఒక్కతే వెళ్తుందని ఇద్దరం కలిసి పరిగెత్తుకుని వెళ్ళాం.ఇక ఇంటికి వెళ్ళాం.నాగ నేను బాగా కలిశాం. అది నాతో వచ్చేది. స్కూల్ కి తర్వాత స్కూల్లో జీలకర్రగూడెం తీసుకెళ్తున్నారు.నేను వెళ్లాను. మరలా మేము అందరం వెళ్ళాం.

నేను కాలేజీకి ఒకరోజు వెళ్ళలేదు. ఆరోజు శిరీష కోమలిని చూసుకోకుండా సరదాగా తోసింది. పాపం కోమలికి సిమెంట్ పూత వేశారు. అలా ఆ చేతితోనే వచ్చేది అక్కడికి ఎటు చూసినా రాళ్లు రప్పలు బస్సులో ఎంతో ఎంజాయ్ చేశాం . డాన్స్ పాటలు పాడడం దారిలో కనిపించే వాళ్లకు చేసుకునేవాళ్ళం. ప్రసాద్ సార్ మాతో ఒక స్టూడెంట్ లా కలిసిపోయారు .

అక్కడికి చేరుకున్నాం. ఎంతో ఎంజాయ్ చేశాం అక్కడ అంతా చెట్లు అడవి పుట్టలు ఉన్నాయి. ఎంతోబాగా తిరిగాం . కుంటలు ఉన్నాయి. తిన్నాం ఆడుకున్నాం. తిరిగాం అన్ని చూసాం. రాయి మీద రాయి పెడితే రాయి మీద ఎన్ని రాయల్ పెడితే అన్ని బిల్డింగులు కట్టుకుంటారని చెబితే అందరూ కట్టాం. ఇక ఇంటికి బయలుదేరాం. ఇంకా వచ్చేటప్పుడు వాంతులు చాలామందికి ఇంకా నాకు కూడా వాంతులు బస్సు ఆగడం దిగడం ఎక్కడం ఆగడం సరిపోయింది.

10th class లైఫ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో మర్చిపోలేనిది ఎన్నో జ్ఞాపకాలు ఉంటాయి. అసలు మళ్లీ 10thలో జాయిన్ అయితే బాగుండు అనిపిస్తుం. ది సార్ లెసన్ చెబుతుంటే మా ఫ్రెండ్స్ ఉప్పు కారం మామిడికాయలు తెచ్చుకుని వాటిని కోసుకుని తింటే వాళ్ళం. ఆయన చూస్తారేమో అని భయం ఉన్నా సరే తినడం ఆపి వాళ్ళము కాదు. తరవాత నారింజకాయ మరొక ఫ్రెండ్ తీసుకొచ్చేది. పుల్లపుల్లగా ఉప్పు కారం నంచుకుని తింటే ఆహా అసలు చెప్పలేను. బెంచ్ కి ఒక కాయ చొప్పున పెంచుకునేవాళ్ళం. పాపం ఎవరమూ దొరికే వాళ్ళము.కాదు కానీ మీరు మాత్రం ప్రతి సారి దొరికేది. సార్ కు కూడా ఒక కాయ ఇచ్చి తప్పించుకునేది.

హవర్స్ఎగరగొట్టి డ్రిల్ సార్ దగ్గరికి వెళ్ళేవాళ్ళం. అసలు కోకో చాలా బాగా ఆడేవాళ్ళం ఎప్పుడూ క్లాస్ బంక్ కొడదామని అనుకునేవాళ్లం ఎంతో మంది ఫ్రెండ్స్ మళ్లీ కలుస్తాము అనుకునేవాళ్లం అంత మాటలు గుడికి వెళ్లి మొక్కులు తీర్చుకునే వాళ్ళం మేము పాస్ అవ్వాలని ఎంతో సరదాగా గడిపాం ఇంకా లంచ్ అవర్స్ లో ఇంటికి వెళ్లడానికి సైకిల్ రేస్ పెట్టుకునే వాళ్ళం నేను తమ్ముడు వచ్చేవరకూ అమ్మ తినకుండా మా కోసం ఎదురు చూసేది.

ఇద్దరం ఇంటికి వెళ్లాక ముగ్గురం కలిసి తినేవాళ్లం మళ్లీ అమ్మ దగ్గర డబ్బులు అడిగి పచ్చడి ప్యాకెట్లు కొనుక్కుని స్కూల్కి వెళ్లి దాన్ని మళ్ళీ అందరం అనేవాళ్ళం. ప్రైవేట్ క్లాసులో స్నాక్స్ కోసం ఎదురు చూసే వాళ్ళం గ్రౌండ్లో కూర్చోబెడితే ఒకరిమీద ఒకరు రాళ్లు విసుక్కునేవాళ్ళం సార్ చూసిన తిట్టేవారు నేను కాదు సార్ ఫస్ట్ తను విసిరింది అని చెప్పే వాళ్ళు 10thలైఫ్ అసలు ఎప్పటికీ మర్చిపోలేము అందరం పోటాపోటీగా చదివేవాళ్ళం నైట్ అవుట్ లు చేసేవాళ్లం తెల్లవారుజామున లెగిసి చదువుకునేదాన్ని

తరువాత ఎగ్జామ్స్ అయ్యాయి రిజల్ట్స్ కోసం అందరం చూశాం. అందరం పాస్ అయ్యాను ఎంతో సంబరపడిపోయాం. ఏ కాలేజీ అని చాలా ఆలోచించాను. నేను హథస్య B. R. S జాయిన్ అయ్యాము.అంతా కొత్త ఎవరు తెలీదు మేరీ శాంతి భవాని కోమలి అనిత కూడా జాయిన్ అయ్యారు నాకు కాలేజ్ నచ్చలేదు. బ్యాచ్ బ్యాచ్ లుగా ఉన్నారు నేను ఒక్కదాన్నే అయిపోయాను నేను హథస్య మాత్రమే ఉండేవాళ్ళం .

హథస్య ఎప్పుడుచదువుతూనే ఉండేది. తరువాత ఎంతో మంది ఫ్రెండ్స్ అయ్యారు. అక్కడ కూడా నేను రౌడీని చాలా అల్లరి చేసేదాన్ని. బాగా చదవాలని నిర్ణయించుకున్నాను. చదవడం ప్రారంభించాను.అలాగే ఫ్రెండ్స్ తో బాగా కలిసి పోయాను.యామిని మల్లీశ్వరి లావణ్య రాణి యశస్విఅనిత నేను శాంతి భవాని బాగా కలిసాము.అన్ని షేర్ చేసుకునేవాళ్ళం. గొడవలు జరిగినా కలిసి పోయే వాళ్ళం. ఎంతో బాగా కలిశాం అంతలోనే విడిపోయాం ఎవరు ఎక్కడున్నారో ఏంటో!సార్చెప్పింది బాగా వినేవాళ్ళం. బాగా పోటాపోటీగా చదివేవాళ్ళం.ఆడుకునేవాళ్లం.

ఇంటర్ మాకే తెలియకుండానే గడిచి పోయింది. ఇంటర్ఎన్నో కొత్త విషయాలు నేర్పించింది ఎన్నో జ్ఞాపకాలు మిగిల్చింది ప్రసాద్ సార్ 2a చాలా బాగా చెప్పేవారుమాతో ఫ్రెండ్ లాగాకలిసిపోయారు. ఎస్సైన్మెంట్ పెట్టేవారు. అందరూ అప్పుడే చూసుకుని ప్రిపేర్ అయిపోయాం. నాకు మ్యాథ్స్ అంటే చాలా ఇష్టం. ఆసార్చాలా మంచివారు.

మేము బస్సు లో చాలా ఎంజాయ్ చేసేవాళ్ళం. ఆడుకుని బస్సులోఏమైనా కొనుక్కుని తినేవాళ్ళం.డ్రింక్స్తాగేవాళ్ళం. డ్రైవర్ అంకుల్ కూడా చాలా మంచోళ్ళు మాతో బాగా కలిసిపోయారు మాకు పచ్చి మిరపకాయ బజ్జీలు ఇప్పించే వారు మా కాలేజీ మాకు ఎన్నో పాఠాలు నేర్పింది నేను నా ఫ్రెండ్స్ ని చాలా మిస్ అవుతున్నాను. గణపతి సార్ మాకు బాగా చెపుతారు చాలా సరదాగా ఉంటారు మా కాలేజ్ మూలస్తంభం ముత్యాలు సార్.అంటుకుంటే వదలడు జిడ్డు.ఎప్పుడూ ఏదో ఒకటి అంటూనే ఉంటాడు అన్ని విషయాలలోనూ ముందే ఉంటాడు.

నేను శాంతి భవాని అసలు గొడవలులోముందు ఉంటాం మా తప్పు లేకపోయినా మమ్మల్ని ఎవరైనాతిడితేఅస్సలుపడము. ఇంకా సింగ్ సార్ ఫిజిక్స్ స్టడీ అవర్ చదివించేవారు మేము అసలు ఆయన హవర్లోఉండేవాళ్లం కాదు కావాలని లేటుగా వెళ్లేవాళ్లం ఆయన నిలబెట్టే వారు క్లాస్లోపాపం ఆయన మా గురించి చదవమని చెప్పినా వినే వాళ్ళం కాదు ఆయనను పట్టించుకునే వాళ్ళం కాదు నేను ఇంటర్ సెకండియర్ లో కాలేజీ కి వెళ్ళేదాన్ని కాదు.

అప్పుడు నాకు ఫస్ట్ టైఫాయిడ్. అందుకే చాలా రోజులు మానేశా. తరువాత ఏదో పర్సనల్ వల్ల చాలా రోజులు మానేశా. చదువు తగ్గిపోయింది. పైగా మా తాతయ్య చనిపోయారని అలా అసలు కాలేజ్ కి వెళ్ళేదాన్ని కాదు. భయం వేసింది. ఫెయిల్ అయిపోతానేమో అని ఇంకా పెండింగ్ రాయడం మొదలు పెట్టాను. ఒక వైపు నుంచి చదవడం ప్రారంభించాను. అప్పుడే తెలిసింది.

చదువు విలువ ఒక్కసారి సబ్జెక్టు ఆగితే ఒక వైపు నుంచి పరీక్షలకు సమయం వస్తుంది. నిద్రపట్టేది కాదు. తినే దాన్ని కాదు. చదువు దామన్న నా శారీరక సమస్య వల్ల చదివేదాన్ని కాదు. ఇంకా గట్టిగా నిర్ణయించుకున్నా

నేను చదవాలని.చదివాను అన్ని బాగా.ఎగ్జామ్స్ వస్తున్నాయి. ఇంకా అన్ని పరీక్షలుపాస్అయితేచాలుఅనుకున్నా అని చాలా బాధపడ్డాను మొదటి సంవత్సరంలో 8.5 అయినా వచ్చాయి ఇప్పుడు అవి కూడా రావేమో అని పోనీలే ఇంకా పరీక్షలు అయ్యాయి కరుణ కేసులు పెరిగాయి అప్పుడే కరుణ దూసుకొస్తోంది ఇంకా లాక్ డౌన్ పెట్టారు.

ఇక ఇంట్లో ఉండే చిరాకు వస్తుంది. మావయ్య వాళ్ళ ఊరు వెళ్ళాలి. మా బావ వచ్చాడు నేను మా నానమ్మ బావ వెళ్ళాము. వాళ్ల ఊరు అంటే నాకు చాలా ఇష్టం. అది స్వచ్ఛమైన పల్లెటూరి పచ్చని చెట్లు చాలా ప్రశాంతంగాఉంటుందిఅక్కడ కొండలు ఉంటాయి. అడవి ఉంటుంది. ఎన్నో రకాలజీవులు ఉంటాయి. చాలా ప్రశాంతంగా ఉంటుంది. అసలు నాకు ఎలా చెప్పాలో అర్థం కావట్లేదు. చాలా అంటే చాలా బాగుంటుంది.

కాలేజ్ లో పార్టీ జరిగింది. నేను మా సీనియర్ అక్క కలిసి ఖడ్గం సినిమాలో సాంగ్ కి డ్యాన్స్ చేశాం అందరూ బాగా చేశావ్ అన్నారు. మా ఫ్రెండ్స్ అందరం కలిసి ఓకే సాంగ్ కి డాన్స్ వేసాం ఏమైనా పార్టీ జరిగితే హడావిడి అంతా మాదే ఇంట్లో కంగారు పెట్టి వ్యాన్ వెళ్ళిపోతుందని హడావిడిగా రెడీ అయ్యి పరుగులు తీసే దాన్ని అలా సాయంత్రం వరకు కాలేజీలో ఎంజాయ్ చేసేవాళ్ళం

సెలవలకు ఊరు వెళ్ళాం అక్కడ బాగా తిరిగే దాన్ని తోటల్లో బాగా తిరిగేదాన్ని సాయంత్రం వరకు అక్కడే గడిపేవాళ్ళం నేను మా మావయ్య కూతురు బుడ్డి కలిసి వెళ్లేవాళ్లం ఎంతో బాగా అక్క చెల్లెలు లాగా కలిసి ఉండేవాళ్ళం దానికి నేనంటే చాలా ఇష్టం నాకు అది అంటే చాలా ఇష్టం అది లేకుండా నేను నేను లేకుండా అసలు ఉండలేము

దసరా సెలవులకు అయితే మా అమ్మమ్మ గారి ఇంటికి వెళ్ళే వాళ్ళం అక్కడ నేను, తమ్ముడు,జగదీష్, అక్క, చిన్నారి అక్క, నరేష్, నగేష్, రమేష్, చిన్న అన్నయ్య, సౌందర్య మౌనిక్బావ,శాలీమ్,సత్య అందరం కలిసి సినిమాకి వెళ్ళేవాళ్ళం.

నేను, సంధ్య,సౌందర్య, చిన్నారి మేము బాగా కలిసి ఉంటాం సంధ్య అంటే నాకు చాలా ఇష్టం చిన్నారి అక్క కు ఇద్దరు అబ్బాయిలే కాబట్టి నన్ను కూతురులా చూసుకునేది అన్ని కొన్ని పెట్టేది నేను సంధ్యక్క ఒక లాంటివే కొనుక్కునే వాళ్ళం ముగ్గురం అక్కాచెల్లెళ్ళు కాదు గాని ఫ్రెండ్స్ లో ఉండేవాళ్ళం ఇంకా మాతా హైదరాబాద్ మాత కు ఇద్దరు అబ్బాయిలే మా నాన్న అక్క. పెద్ద బావ HMT కంపెనీ లో గవర్నమెంట్ జాబ్ చేస్తున్నాడు చిన్న బావ కుదురు లేని బిడ్డ లారీ నడుపుతాడు ఆ బావ కి తెలియని విద్య అంటూ ఏమీలేదు.

నాకు ఇంకొక ఫ్రెండ్ తేజ ఉన్నాడు. వాడు నేను ఒకటే క్లాస్ వాడు సేమ్ కోతి. వాళ్ళ చెల్లి సింధు .అది కూడా నా ఫ్రెండే . నాకు స్నేహితులు ఎక్కువ. నేను ఎప్పుడూ నాన్న పార్టీ తమ్ముడు అమ్మ పార్టీ మాకు ఒక కుక్క ఉండేది . దానికి మూడు నెలలు . అప్పుడు వాళ్ళ అమ్మ చనిపోయింది. తమ్ముడు దాన్ని తీసుకొచ్చాడు. అప్పటినుంచి మేము దాన్ని పెంచుతున్నాం. దానికి ఇప్పుడు 8 సంవత్సరాలు వయసు. దాని పేరు స్వీటీ మా నాన్నమ్మ వెనకాలే తిరుగుతుంది. మేము అంటే చాలా ఇష్టం. మాకు అది అంటే చాలా ఇష్టం

తమ్ముడు నేను కొట్టు కునే వాళ్ళం. మధ్యలో అమ్మ అడ్డం వస్తుంది కానీ మళ్ళీ కలిసి పోయే వాళ్ళం. మా ఊరిలో వినాయకుడు భోజనాలు అయితే చాలు మా వీధి నేను, లక్ష్మీ, గాయత్రి,మానస,యామిని అందరం కలిసి వెళ్లి సందడి చేసేవాళ్ళం. వన భోజనాలు అయితే కూడా అందరం కలిసి వెళ్లేవాళ్లం సంక్రాంతి వచ్చిందంటే మా ఊరిలో సందడి మా వీధిలో ముగ్గులు పోటీ జరిగేది చాలా పోటాపోటీగా వేసేదాన్ని డిసెంబర్ 31న రాత్రి పడుకునే వాళ్ళం కాదు ఆ రోజు అంతా మా వీధి లో సందడే సందడి పండగలకుమా అత్త బావలు వచ్చేవారు సినిమాకి వెళ్ళే వాళ్ళం.

తర్వాత ఇంటర్ అయిపోయాక ఏ కాలేజీలో జాయిన్అవ్వాలో అర్థం కాలేదు ఆఖరికి నా చదువుGovt డిగ్రీ తో ముడిపడింది డిగ్రీ లో జాయిన్అయ్యాను ఎవరు తెలియలేదు మొదట్లో తర్వాత హథస్యజాయిన్ అయ్యింది నాకు నేను ఇప్పుడు అందరూ బానే పరిచయమయ్యారు మా సెకండ్ సేమ్ అయ్యాక హదస్యకి పెళ్ళి కుదిరిందిఇంకా నేను ఒక్కదాన్నే అయిపోయాను అనుకున్నాను. అప్పుడే గొల్లమ్మ రమ నా చిన్నప్పటి స్నేహితులుఇప్పుడు రమా,గొల్లమ్మ బాగా కలిసిపోయారు ఎంతలా అంటే వాళ్లు లేకుండా కాలేజీ వెళ్ళలేను అంత ఇంకా క్లాసులో సింధు,లావణ్య, భాగ్యప్రియ వాళ్లు కూడా బాగానే మాట్లాడుతున్నారు అలా డిగ్రీ జీవితం నడుస్తుందిఇదండీ నా గురించి. 12.10.2002 దగ్గర నుంచి ముఖ్యమైన నా జీవితంలో జరిగిన విషయాలు అన్నీ చెప్పాను.

## కవిత రాస్తున్నప్పుడు

**చింతా.అప్పల నాయుడు పార్వతీ పురం, మన్యం జిల్లాఆంధ్ర ప్రదేశ్.**

గరిట పట్టుకొని
వంటలొండు తున్న భీముడిలా
కొత్త సత్తువ నాలోకి
వచ్చి వాలతాది
కవిత రాస్తున్నప్పుడు
కోడి పిల్లలను గెద్ద
తన్నుకు పోవాలనుకున్నపుడు
తల్లి కోడి మెలకువ
నాలో తలుక్కు మంటాది
కవిత రాస్తున్నప్పుడు
ఇల్లు కడిగి
ముగ్గులేస్తున్నట్టు
పొయ్యిలో సురీడులా మండే
పిడకని
కుట్టుగర్రతో పొడిసినట్టు
కవిత రాస్తున్నప్పుడు
మంగలి సీతారావుడు మావ
సిన్నప్పుడు నా సింపిరి బుర్రను
సిక్కులు తీసి
కత్తిరించి నూన రాసి
నున్నగా దువ్వినట్టే వుంటాది
కవిత రాస్తున్నప్పుడు
మా ఊరి స్వర్ణకారుడు

సినమేత్తు బంగారాన్ని
సిత్ర మైన ముక్కుపుల్ల జేసి
మురిసిపోయి నట్టి గుంటాది
కవిత రాస్తున్నప్పుడు
చంటిపిల్లకి
తాన మాడించి చేదు పట్టి
తలను దువ్వి గౌను తొడిగి
ముస్తాబు చేసినట్టు వుంటాది
కవిత రాస్తున్నప్పుడు
ముల్లు ముట్రా ఏరి
గడ్డి పీకి గట్లు చెక్కి
మడి చక్కని వుడుపు మడికోసం
తయారు చేసి నట్టే వుంటాది
కవిత రాస్తున్నప్పుడు
సరాసరి పూర్తి కావచ్చే సరికి
నన్ను నేను
తేరుకొని చూసుకుంటాను
ఒక సన్నకారు రైతు లా
నాకు నేనే అనిపిస్తాను.

## సంచలనాత్మక చలనం.చైతన్యం కలిగించే చలం కథలు

అలేఖ్య B.Sc (BZC) రెండవ సంవత్సరం,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం-ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-534198

చలం కథలు ఈ పుస్తకంలో ప్రస్తుత మానవ సమాజంలో మనుషులు యొక్క మనస్తత్వాలు ఎలా ఉంటాయో ఎదుటి వారిపై వారికి ఉండే ఆలోచనలు ప్రస్తుత సమాజంలో మనుషులు ఏ ఆలోచనలతో ఏ మనస్తత్వాలతో మనసునిండా తంత్రాలు కుళ్ళితో జీవిస్తున్నారు. చలం గారు రాసిన కథలలో కొన్నిటిల్లో మనుషులు ఎదుటివారిని ఏ విధంగా చూస్తారు.ఏ విధంగా మాట్లాడతారు మాట్లాడిన తర్వాత ఏ విధంగా స్పందిస్తారు.వారి మనసులోని మాటలుపైకి చెప్పకుండా బయటికి ఎలా నటిస్తారు.ఇటువంటి విషయాలన్నీ ఈ పుస్తకంలో చెప్పబడ్డాయి.

చలంగారు రాసిన కొన్ని కథలలో నాకు నచ్చిన కొన్ని కథలను నేను చదివాను వాటిలో ఆత్మహత్య, అభినవ సారంగదుడు, ఆమె పెదవులు, ఆకాశం కురుపు, ఎదగనే లేదు, ఓ పువ్వు పూసింది. ఈ కథలలో మనుషులు ఎదుటివారిని ఏ విధంగా చూస్తారు ఏ విధంగా మాట్లాడుతారు ఏ విధంగా ఒకరి మనసును బాధ పెట్టవచ్చు ఏ విధంగా ఒకరి మనసును గాయపరచవచ్చు అనే విషయాలు కూడా మనకు తెలుస్తాయి ప్రస్తుత సమాజంలో ఆడవాళ్ళైనా మగవాళ్ళైనా ఏ దృష్టితో చూస్తారు ఏ విధంగా మనసులో ఒకటి పెట్టుకుని బయటకు ఇంకొక విధంగా ప్రవర్తిస్తారు.ఈ విధమైన లక్షణాలు అన్నీ చలంగారు కథలు పుస్తకంలో చెప్పబడ్డాయి.

ఈ కథల పుస్తకంలో ఆడవారు మగవారిని ఏ విధంగా చూస్తారు.వారితో అలా ప్రవర్తిస్తారు.కోరికలను ఎలా అదుపు చేసుకోవాలి.ఒకరినొకరు ఏ విధంగా చూసుకోవాలి.ఎలా గౌరవించాలి.ఒకరికి ఇంకొకరు ఎలా గౌరవం ఇవ్వాలనే విషయాలు కూడా ఉన్నాయి. ఈ కథలపుస్తకంలో కొన్ని కథలలో ప్రకృతి గురించి కూడా ఉంది.

ప్రకృతి ఆ ప్రకృతి గురించి చెప్పబడిన కథ 'ఒక పువ్వు పూసింది' ఈ కథలో ఒక పువ్వు తన అమాయకత్వంతో ఏ విధంగా ప్రవర్తిస్తుందో ఏ విధంగా వాళ్ళ అమ్మతో ఉంటుందో అనే విషయాల గురించి చెప్పబడుతుంది.ఈ ప్రపంచంలో సుఖ దుఃఖాలు కష్టాలు నష్టాలు ఎలా ఓర్చుకోవాలి ఎలా వాటిని అధిగమించాలి అనే విషయాలు కూడా చెప్పబడ్డాయి.

చలం గారు కథలలో ఎక్కువ స్త్రీపురుషుల మధ్యన జరిగే విషయాలే ఎక్కువగా చెప్పబడ్డాయి ఒకరిపట్ల ఒకరు ఏ విధంగా ప్రవర్తిస్తారు ఎలా ఉంటారో అనే విషయాలు చెప్పబడ్డాయి ఒక్కొక్కరి మనస్తత్వం ఒక్కొక్కలా ఉంటుంది అనే విషయాన్నితెలుసుకోవడానికి చలం గారు కథల చదువుకోవచ్చు.

**ఆత్మహత్య:**

ఆత్మహత్య ప్రస్తుత సమాజంలో ప్రస్తుత కాలంలో చాలా చులకనయిగా అయిపోయింది. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అది చిన్నవారైనా పెద్దవారైనా ఆ సమస్యను ఎదుర్కొనే ధైర్యం లేక,దానిని ఎదుర్కోలేక వెంటనే ఏదోక విధంగా తమప్రాణాలను తీసుకుంటున్నారు.ఈ ప్రపంచంలో అన్ని సుఖ దుఃఖాలను తట్టుకునే కష్టసుఖాల్ని ఓర్చుకొని జీవించాలని ఈ ఆత్మహత్యనే కథలో చలం గారు చెప్పడం జరిగింది. ఆత్మహత్య అనే కథలో చలం గారు ఒకరోజు వార్తాపత్రిక చదువుతుండగా ఆ వార్త పత్రికలో సంవత్సరానికి 8500 మంది సుమారుగా ఆత్మహత్య చేసుకుంటున్నారనే విషయాన్ని చదివిన వెంటనే చలం గారికి వారు ఎలా చనిపోతున్నారనే విషయాన్ని ఒకసారి ఊహించుకున్నారు.

ఆయనకే చాలా భయాన్ని కలిగించింది.ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చనిపోవడం వారు ఊహించుకోవడం జరిగింది. కానీ తర్వాత చలం గారు ఫ్రెంచ్ కథానాయకుడైన మోపాసా రాసిన కథను ఆత్మహత్యల క్లబ్ అనే పుస్తకాన్ని చలం గారు చదివారు. దానిలో ఆత్మహత్య చేసుకునే వాళ్ళ కోసం ప్రత్యేకంగా ఒక క్లబ్ ని పెడతారు. దానిలో చాలామంది వాళ్లకి సహాయం చేయడానికి ఒంటరి వారెవరైనా ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే ఆ క్లబ్ కి వెళ్లేవారు. ఒకవేళ క్లబ్ లోని సభ్యులు మొదట వచ్చిన వాళ్ల సమస్యఏమో తెలుసుకుంటారు. అది వారు తీర్చగలిగే సమస్యయితే వారికి ప్రేరణని ధైర్యాన్ని ఇచ్చి, వారికున్న సమస్యలను పోగొడతారు. లేదా వారు తీర్చలేని సమస్య అయితేవారు ఆత్మహత్య చేసుకోవడానికి ఆ క్లబ్ లోని సభ్యులే వారికి సహాయం చేస్తారు.

ఈ విధంగా వారు ఏ బాధ ఏ నొప్పి లేకుండా హాయిగా ప్రాణాలు విడుస్తారు. ఈ విధంగా ఫ్రెంచ్ కదా నాయకుడు ఉపాస తన కలలో ఈ కలను కంటాడు. ఇదే కల నిజమైతే చాలామంది ఆత్మహత్య చేసుకునేవారు వెనక్కి తిరుగుతారు.అలాగే తీర్చలేని సమస్య ఉన్న వారికి ఆత్మహత్యను సులువుగా ఎలా చేసుకోవాలో ఒక దారిని చూపిస్తుంది.

**అభినవ సారంగదుడు**

ఈ కథలో సారంగదుడు అనే ఒక వ్యక్తి తన పై అధికారి అయిన శంకరాచార్యుని కలవడానికి వాళ్ళు ఇంటికి వెళతాడు. అతను బాగా డబ్బున్న వ్యక్తి ఎవరినైనా కలవాలన్నా తనకంటూ ఒక రకమైన దుస్తుల్ని ధరించే అతనిని

కలవాలని అతను ఒక నియమం పెట్టుకున్నాడు. అలాగా శంకరాచార్యుని కలవడానికి వచ్చిన వ్యక్తి సారంగడు ఇతనికి ఊరిలో మంచి సారంగదుడు అనే పేరు ఉంది. ఎందుకంటే వాళ్ళ పిన్నితోనే సారంగా నాటకం కొనసాగించాడని ఊరిలో ఒక పుకారు వెలసింది.దానికి కారణంగా అతని తండ్రి తనని ఇంటిలోంచి గంటి వేశాడు.

ఆ తరువాత ఆపుకానులేమీ పట్టించుకోకుండా తనకంటూ కొన్ని విలువలను తనకంటూ కొన్ని నియమాలను పెట్టుకున్నాడు. సారంగడు అలా ఒక రోజు శంకరాచార్యులని కలవడానికి సారంగడు వాళ్ళ ఇంటికి వెళ్ళాడు.కానీ అక్కడ శంకరాచార్యుడు లేడు. అక్కడ ఆ ఇంటిలో పనిచేసే ఒకరు వచ్చి సారంగదుడికి కొన్ని దుస్తుల్ని ఇచ్చి వేసుకుంటేనే మీరు ఆయన్ని చూడగలరు అని చెప్తాడు. సారంగడు తనుకా బట్టలు వేసుకోవడం ఇష్టం లేదని అంత చెప్పినా వినిపించుకోడు. కానీ మీరు ఈ దుస్తులు వేసుకుంటూనే ఆయన్ని కలవచ్చని అని ఒకరు చెప్తాడు. ఇంకా తప్పని పరిస్థితుల్లో సారంగడు అదృష్టం వేసుకుంటాడు. వేసుకొని తాను ఎంతో అందంగా ఉన్నానని ఈ విధంగానే ఉండాలని కోరుకుంటాడు.

తర్వాత నౌకరు సారంగదున్ని అతని దగ్గరకు తీసుకువెళతానని చెప్పి పైకి తీసుకువెళ్లి ఒక గదిలోకి వెళ్ళమంటాడు.సారంగడు ఆ గదిలోకి వెళ్లిన వెంటనే చుట్టూరా ఏమీ కనబడదు.మొత్తం చీకటిగా ఉంటుంది. కొంతసేపు ఆగిన తర్వాత లైట్లు ఫ్యాన్లు వాటి అంతట అవే ఆన్ అయి ఉంటాయి. అవి ఎవరికి కనబడకుండా అమర్చబడ్డాయి.

ఆ గదిలో ఒక అందమైన అప్సరసలాంటో అమ్మాయి ఉంది. అమ్మాయిని చూడగానే ఎవరైనా అమ్మాయి చాలా అందంగా ఉంది. అమ్మాయిని చూసిన సారంగదుడు కూడా కొంచెం ఆమె వైపు ఆకర్షితుడు అయ్యాడు. కానీ ఆమెను అంతగా పట్టించుకోలేదు. కానీ ఆమె మాత్రం సారంగదుడిని ఎప్పుడూ తాకుతూ కూర్చుంది. ఆ వేడికి సారంగదుడి మీద మొహం కలిగింది.కానీ సారంగదుడు దాన్ని పట్టించుకోకుండా ఆమెను నెట్టేస్తూనే ఉన్నాడు. అయినా కానీ ఆవిడ వినిపించుకోకుండా సారంగదుడిని ముట్టుకుంటూనే ఉంది.

కొంతసేపు ఆగిన తర్వాత ఆమె నా ముసలి భర్తతో నేను ఎలా ఉంటాను. తను నన్ను చాలా ఇబ్బంది పెడుతున్నాడు. అందుకే నేను నీ దాన్ని నువ్వు నాకు కావాలి అని చెప్పడంతో సారంగదుడు కూడా కొంచెం ఆమెపై ఆకర్షితుడై ఆమెను కౌగిలించుకుంటాడు. కానీ చాలాసేపటి తర్వాత కౌగిలించుకున్న తర్వాత బయట నుంచి కట్ అనే శబ్దం వినిపిస్తుంది. ఇదంతా వాళ్లు ఒక విధంగా షూటింగ్ తీస్తున్నారు. కానీ సారంగదడికి చాలా కోపం వచ్చింది. తను అభిప్రాయాలతో తను ఇష్టాలతో ఆడుకున్నారనే దురభిప్రాయం వచ్చింది తనకి. ఈనాటి సమాజంలో వ్యక్తికి ఉన్న అభిప్రాయాలకు ఇష్టాలకు విలువ లేకుండా ఎదుటివారు అపహాస్యం చేసే విధంగా ఉంటున్నాయి. ఒకరి భావాలు మరొకరికి హాస్యాస్పదంగా ఉంటున్నాయి. అలా ఉండకూడదని చెప్పడమే ఈ కథ ముఖ్యోద్దేశ్యం.

**ఎదగనేలేదు**

ఈ కథలో ఒక ఇద్దరు ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు కానీ వాళ్లకున్న కామ దాహం వల్ల ఎప్పుడూ కామ సుఖాలలోనే గడిపేవారు.దాని కారణంగా ఆ అమ్మాయి దినదినానికి కృషిస్తూ ఉండేది.కానీ అబ్బాయి బానే ఉండేవాడు. ఆ అబ్బాయికి అమ్మాయి మీద విరక్తి కలిగింది. తను అందం తగ్గిపోతుందని తనని చూడడానికి కూడా అసహ్యించుకునేవాడు ఆ యువకుడు. కానీ అమ్మాయికి మటికి ఆ యువకుడు మీద ఉన్న ప్రేమ ఇంచు కూడా తగ్గలేదు. ఆ అమ్మాయి ఎంతో ప్రేమగా పలకరించినా ఆ అబ్బాయి ఛీదరించుకుని వెళ్ళిపోయేవాడు.ఎంత చూసినా కూడా నువ్వు నాకు ఏం చేశావు ఏమిచ్చావని అడిగేవాడు.

అమ్మాయి చూడడానికి మొదట్లో చాలా అందంగా ఉండేది. కానీ వాళ్లు రోజురోజుకీ కామ క్రీడలను ఎక్కువగా చేయడం వల్ల అమ్మాయి కృషిస్తూ ఉండేది. అలా ఆమె గర్భవతి అయిన తర్వాత ఆమె కంటూ సరైన శరీరం గాని అవయవాలు గానీ ఏమీ అందంగా లేకపోవడం వల్ల ఆమె భర్త తనను అసహ్యించుకోవడం మొదలుపెట్టాడని తెలుసుకున్న కూడా అతనిని చాలా ప్రేమగా చూసుకునేది. తన భార్యకి ఒంట్లో బాగోకపోవడం తనకి కొంచెం బాధను కలిగించింది . అయినా ఆ బాధను దయను జాలిని లోపలే దాచుకుని పైకి మాత్రం కోపంగా నటించేవాడు. ఆమె చూసుకోవడానికి వాళ్ళ భర్త వాళ్ళ అత్త వాళ్ళ అమ్మాయి వచ్చారు. కానీ ఆ భర్త ఒకరోజు వాళ్ళ అత్తతోనే తన సుఖాల్ని తీర్చుకోవడానికి ప్రయత్నించాడు. ఈ విషయం తన భార్యకు తెలిసి తను చాలా బాధపడి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది.

ఈ విధంగా ప్రస్తుత సమాజంలో మనుషులు తమకున్న బంధాలను కూడా లెక్కచేయకుండా వాళ్లకు ఉన్న కోరికలను ఏ విధంగా తీర్చుకుంటున్నారో మనం తెలుసుకోవచ్చు. ప్రస్తుత సమాజంలో ఏ విధమైన సంబంధంలో ఉన్నా కూడా ఎదుటివారిని ఒక విధమైన దృష్టితో చూస్తున్నారు. ప్రస్తుత సమాజంలో బంధాలకు ఎటువంటి విలువ లేదు. వాళ్లకున్న కోరికలను తీర్చుకోవడానికి అన్ని బంధాలను తెంచుతున్నారు. అది సమాజంలో ఒక మూడచారంగా మిగిలిపోతుంది. అది భవిష్యత్తు తరాలకు కూడా చాలా దురదృష్టకరమైన పరిస్థితులను తీసుకువస్తుంది. మనం ఎదుటివారికి సహాయం చేయవచ్చు కానీ వాళ్లు దాన్ని ఏ విధంగా తీసుకుంటారో కూడా మనం చూసుకోవాల్సి ఉంటుంది. మనం జాలితో దయతో చేసిన ఎదుటి వాళ్ళు దానిని వేరే రకంగా తీసుకుని మనతో చాలా వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ ఉంటారు. దానిని మనం ఎప్పుడూ గమనిస్తూనే ఉండాలని కథ చెప్తుంది.

## ఓ పువ్వు పూసింది

ఈ కథలో చలం గారు మనకు ప్రకృతి గురించి చెప్పడానికి ప్రయత్నం చేశారు ఒక అడివిలో ఒక అర్ధరాత్రి ఒక పువ్వు పూసింది అది చీకట్లో ఉండడం వల్ల చాలా భయపడుతుంది ఆ పువ్వుకి దాని చుట్టూరా ఉన్న పువ్వులు తీగలు దానికి ధైర్యం చెప్పి వాళ్ళ అమ్మ దగ్గరకు తీసుకువెళతాయి. తీసుకువెళ్లిన తర్వాత పువ్వు నువ్వు ఎవరని అడుగుతుంది. నేను మీ అమ్మనని చెప్తుంది. మరి నీ మొఖం కనబడట్లేదు నాకు చూపించమంటే తెల్లవారే దాకా ఆగు చూపిస్తానంటుంది. ఆ పువ్వుకి చాలా ఆసక్తి. అడివిలో ఏమేం జరుగుతుందా? ఎక్కడ ఏం జరుగుతుందా? అని చాలా ఆసక్తిగా ఉండేది. ఎప్పుడు చూసినా తల్లిని ప్రశ్నలు అడుగుతూనే ఉండేది. అడివిలో పువ్వు చుట్టూరు ఉన్న మృగాలని పక్షులని చూసి చాలా ఆనందంగా ఉండేది. వాళ్ళ అమ్మతో కూడా చాలా ప్రేమగా ఉండేది.

ఒక రోజు దానికి ఒక కష్టం వచ్చింది. దాని చుట్టూరు ఉన్న అన్ని దానికి ఆ పువ్వుకి సహాయం చేశాయి. ఆ తల్లికి ఆ చుట్టూరు ఉన్న చేసిన సహాయం చూసి ఆ పిల్ల పువ్వు కూడా తల్లిని అమ్మ నీకు వీళ్ళు అందరూ ఎందుకు సహాయం చేస్తున్నారు అని అడిగింది. ఎందుకంటే నేను మీ నాన్న కూడా వీళ్ళందరూ ఆపదలో ఉన్నప్పుడు కొన్నిసార్లు వాళ్ళకి సహాయం చేశాను కాబట్టి. మనకు కూడా వాళ్ళు సహాయం చేశారు అని ఆ పిల్లతో చెప్తుంది. అప్పుడు తల్లి తనతో చెప్తుంది. ఎప్పుడు మనం ఎవరికి సహాయం చేసినా తిరిగి మనం ఏది ఆశించకూడదు. మనకు వచ్చే కర్మఫలం ఎటువంటిదో అది మనం చేసే పనులు మీదే ఆధారపడి ఉంటుంది కాబట్టి మనం ఎప్పుడూ మంచి పనులే చేయలేదు.ఎదుటి వారికి ఎప్పుడూ హాని చేయకుండా ఉండాలి. అప్పుడే మనకి మంచి జరుగుతుంది.

ఒకవేళ మనకు తెలియకుండా ఏదైనా తప్పు చేసినా దానిని మనం చూసుకుని సరి చేసుకోవాలని పువ్వు తల్లి పిల్లలతో చెబుతోంది. అప్పటినుంచి ఆ పిల్ల పువ్వు అందరితోనూ స్నేహంగా ఎటువంటి గొడవలు పడకుండా అందరికీ

సహాయం చేస్తూ వాడివిలో మంచి పేరు తెచ్చుకుంది. ఈ కథల ద్వారా మనం కూడా నేటి సమాజంలో ఎవరికీ చెడు చేయకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేసి మనకు మనశ్శాంతిగా జీవించడానికి తోడ్పడుతుందని ఈ కథ మనకు చెబుతుంది.

## ఆధునిక తెలుగు సాహిత్యంలో గిరిజన, సంచార జాతులు సాహిత్య, సాంస్కృతిక అధ్యయనం

డా ॥విజయ్ ధీరావత్
హైదరాబాద్ విశ్వ విద్యాలయం
సెల్. 9618948958

ఉపోద్ఘాతం :`

భారతదేశం విభిన్న మతాల, జాతుల, కులాల, తెగల సమాహారం. ఇందులో భాగమైన తెలుగు రాష్ట్రాలలో కూడా ఈ వైవిధ్యం లేకపోలేదు. సాహిత్యం సమాజ ప్రతిబింబం అనుకున్నప్పుడు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి సాహిత్యానికి మించిన ఆధారాలు లేవు. కాబట్టి విభిన్న మతాలు, జాతులు, కులాలు, తెగలు, సామాజిక నేపథ్యాలు, సాహిత్య, సాంస్కృతిక విషయాలు అధ్యయనం చేయకపోతే భారతీయ సమాజాన్ని, అందులో భాగమైన తెలుగు సమాజాన్ని అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామనుకుంటున్నా నేటికి ప్రధాన జీవన స్రవంతిలో కలవకుండా, కొండల్లో, కోనల్లో, అభివృద్ధికి దూరంగా, అడవుల్లో జీవనం సాగిస్తున్న గిరిజన తెగలు ఎన్నో ఉన్నాయి.

ఈ గిరిజన జీవన విధానాన్ని అర్థం చేసుకోవాలంటే, వారి పుట్టుక, వికాసం, సంస్కృతి, సంప్రదాయాలను, ఆచారా వ్యవహారాలను, చారిత్రక విషయాలను గురించి అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతో వుంది. ఆదిమ జాతులు చాలా కాలం నుండి కొండ కోనలకే పరిమితమై జీవిస్తూ ఉండడం వల్ల నాగరిక సమాజంతో సన్నిహిత సంబంధాలు ఏర్పడలేదు. వీరు ప్రత్యేక సంస్కృతిని, అలవాట్లను, ఆచార వ్యవహారాలను కలిగి ఉండడం వల్ల వీరిని గిరిజనులుగా గుర్తిస్తున్నారు.

'గిరిజనులు' అనే పదంలోనే వారు గిరులపై నివసించే వారు అనే అర్థం వుంది. గిరి అంటే 'కొండ'. కొండ మీద నివసించే వారే గిరిజనులు అని అర్థం. వీరినే 'ఆదివాసులని' కూడా పిలుస్తున్నారు. గిరిజనులు అనే మాట కన్నా ఆదివాసులు అనే మాటను చారిత్రకార్థం, గౌరవార్థాలలోను సామాజికవేత్తలు వాడుతున్నారు. ఆదివాసులంటే ఈ దేశంలో ఆది నుండి నివసిస్తున్న వారని అర్థం. గిరిజనులను, ఆర్యులు ఆ దేశంలోకి రాకముందు నుండే ఇక్కడ నివిసిస్తున్న వారుగా భావిస్తున్నారు. అటవీ ప్రాంతంలో, నాగరిక సమాజానికి దూరంగా నివసిస్తున్న వారిని 'గిరిజనులు'గా భారత రాజ్యాంగం గుర్తించింది. వీరు ప్రధానంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి సంచార జీవనం కొనసాగిస్తూ ఉంటారు. సంచార జాతులలో ఎస్సి, ఎస్టి, బి.సి. కులాలకు చెందిన వారు కూడా ఉన్నారు. సంచార జీవనాన్ని గడుపుతున్న తెగలలో ప్రధానంగా గొండులు, కొండరేడ్లు, కోలం చెంచు, లంబాడీలు, ధోటీలు, భిల్లులు, పరదాన్లు, అందలు, నక్కలు, ఎరుకల, యానాది, కోయ, నాయక పోడులు, బుడగ జంగాలు, బుడబుక్కలు, విప్రవినోదులు, దొమ్మర, మందేచ్చులు, మొండోళ్ళు, పూసలోళ్ళు, గువ్వలోళ్ళు, షికారీలు, గంగిరెద్దుల వాళ్ళు, దాసర్లు, నక్కలోళ్ళు, గొరవయ్యలు, మొదలగు వారున్నారు.

ఆధునిక సాహిత్య ప్రక్రియలలో బాగా ప్రచారం పొందుతున్న ప్రక్రియలు నవల, కథానిక, వచన కవిత్వం. ఈ ప్రక్రియలు పాశ్చాత్య సాహిత్యం ప్రభావంతో భారతదేశంలోకి వ్యాపించాయి. గిరిజనుల, సంచార జాతుల జీవితాలను వారి పద్ధతులను, కట్టుబాట్లను చిత్రించే నవలలు, కథలు, వచన కవిత్వాలు భారతీయ సాహిత్యంలో పరిమిత భాషల్లో వెలువడ్డాయి. భారతీయ నవలల్లో గిరిజన జీవితాలను చిత్రించిన నవల మొదట అస్సాంలో వెలువడిరది. రజినీకాంత్ బర్దొల్వా 'మిరిజియరి' (మిరిబాలిక) అనే నవలను 1884లో అస్సామీ భాషలో రాశారు. ఒరియాలో 'బిబాసిని' అనే మరో నవల గిరిజన జీవితాలను చిత్రించింది.

తెలుగు భాషలో గిరిజన, సంచార జాతుల నేపథ్యంతో నవలలు పరిమితంగా వచ్చాయి. గిరిజన ప్రస్తావన తెలుగులో మొదటిసారిగా నరహరి గోపాల కృష్ణమ సెట్టి రచించిన 'శ్రీరంగ రాజ చరిత్ర' (1972) లో వెలువడిరది. ఈ తరువాత మొదటిసారిగా గిరిజన జీవితాన్ని చిత్రించిన రచయిత కొర్రపాటి గంగాధర రావు రాసిన 'లంబాడోళ్ళ రాందాసు' నవలగా పేర్కోనవచ్చు. ఈ నవలల్లో లంబాడీల సంస్కృతిని, సంప్రదాయలను చిత్రీకరించాడు. ఈ నవలలో గిరిజనేతరుడైన రాందాసు ఆ గ్రామంలో గిరిజనులను చైతన్యవంతులను చేయడానికి ప్రయత్నిస్తుంటాడు. రాందాసును ఆ గ్రామ తండా స్త్రీలందరు దేవుడిగా భావిస్తారు. ఒకరోజు రాత్రి కాలూ, జగ్గూ, భీమా, మల్లులు పొలంలో రాందాసు పడుకున్న మంచానికి నిప్పు అంటిస్తారు. మర్నాడు రాందాసు వాళ్ళకు కన్పిస్తాడు. వాళ్ళు రాందాసు దగ్గర ఏదో మహాత్యం వుందని భావిస్తారు. 'చుక్కి'కి ఇచ్చి పెళ్ళి చేస్తారు. వాళ్ళకు కొడుకు పుడతాడు. రాందాసు తండాలోని ప్రజలలో చైతన్యం తెస్తాడు. కానీ ఒక రోజు తండా నాయకుడైనా సింగం నాయకుడి కొడుకు కొండలో పడి మరణిస్తాడు. అతనిని బతికించమని తండా ప్రజలు రాందాసు దగ్గరికి వస్తారు. రాందాసు ఆ బాలుడిని నేను బ్రతికించలేనని చెబుతాడు. చివరకు రాందాసును ఆ తండా ప్రజలు చంపేస్తారు.

ఈ నవలతో పాటు వివిధ గిరిజన తెగల జీవితాలను చిత్రించిన నవలలు కూడా ఉన్నాయి. వట్టి కోట ఆళ్వారు స్వామి రాసిన 'గంగు' నవలలో గిరిజన ప్రస్తావన ఉంది. ఇందులో రచయిత గిరిజనుల భూముల సమస్యతో పాటు వాళ్ళపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తెలియజేసే ప్రయత్నం చేసారు.

అలాగే దాశరథి రంగాచార్య రాసిన 'చిల్లర దేవుళ్ళు' నవలలో లంబాడీల భూమి సమస్యను. వారి పోరాటాలను, చైతన్యాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించారు. మరో గిరిజన నవల 'కొమరం భీము' ఈ నవలను సాహూ, అల్లం రాజయ్య రచించారు. ఇందులో గొండులు తమ భూమి సాధన కోసం నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కథా వస్తువుగా చేసుకొని ఈ నవలను 1983లో రచించారు. ఈ నవలలో నాయకుడు కొమురం భీము. భీం, చిన్నూమ్, సోంబాయి దంపతులకు జన్మిస్తాడు. భీము కుటుంబం సుర్దాపూర్లో అడవిని నరికి సాగు చేసుకుంటారు. ఆ గూడెం పట్వారి లక్ష్మణ రావు వచ్చి కౌలు అడుగుతాడు. భీం లట్టుతో పట్వారి తలపై బలంగా కొడ్తాడు. భీం కోసం పోలీసులు వస్తారు. భీం చాయ్ పత్తి దేసంకు వెళ్ళి అక్కడ పని చేస్తుంటాడు. ఆ తేయాకు తోటలోని కార్మికులలో చైతన్యాన్ని తీసుకు వస్తాడు. భీం మేస్త్రీపై తిరగబడి అక్కడి నుంచి తన స్వగ్రామానికి వచ్చి కొత్త పంటలను పండిస్తాడు. చివరకు భీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాడు. ఆ పోరాటంలోనే మరణిస్తాడు.

'అతడు అడవిని జయించాడు' నవలను డా॥కేశవ రెడ్డి రచించారు. ఇందులో ఎరుకల జీవితాన్ని చిత్రించాడు. ఈ నవలలో ముసలివాడు, అతని మనవడు గోపాల్ల చుట్టు కథ అంతా చిత్రించబడిరది. ఈ నవలలో

గిరిజనుడి జీవనాధారం పంది, అడవిలోకి వెళ్ళిన ముసలివాడు చూలు పంది పిల్లల్ని, తల్లి పంది నుండి, అడవి జంతువుల నుండి రక్షించబోయి పంది, పంది పిల్లల్ని కోల్పోయి నిరాశ్రయుడై వచ్చిన ముసలివాడి దీనగాథను ఈ నవల చిత్రించింది.

'అడవి' నవలను 1988 లో వసంత రావు దేశ్ పాండే రచించారు. గిరిజనేతరుల దోపిడిలో గిరిజనులు బలి అవ్వడం, గిరిజనుల బాధలను, గిరిజనులకు, అడవికి వున్న సంబంధాన్ని కథా వస్తువుగా చూపించారు.

'సంఘం' నవలను చిన్నప్ప భారతి రచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, వడ్డీ వ్యాపారుల మోసాలపై గిరిజనులు ఎదిరించి తమ హక్కులను కాపాడుకోవడమే ఈ నవల ఇతివృత్తం. 'సరిహద్దు', 'రాగో' నవలను సాధన రచించారు.

'సరిహద్దు' నవలలో అన్నలు అరణ్యంలో తమ ఆశయ సాధన కోసం ఎటువంటి కష్టాలు పడతారో, రోజు వారి దినచర్యలు, గిరిజనులకు ఎలాంటి సహాయం చేస్తుంటారో తెలపడమే ఈ నవల ప్రధాన ఇతివృత్తం.

'రాగో' నవలలో గొందు స్త్రీల పట్ల అనుసరిస్తున్న కట్టుబాట్లు అణిచివేతలను, ఆచారాలను రాగో వ్యతిరేకిస్తుంది. రాగో స్వేచ్ఛను కోరుకుంటుంది. తను కోరుకున్న స్వేచ్ఛ తమ జాతి స్త్రీలందరూ పొందాలని పయత్నిస్తుంది. రాగో అంటే రామచిలుక అని అర్థం.

'చివరి గుడిసె' నవలను కేశవరెడ్డి రచించారు. రచయిత ఈ నవలలో యానాదుల కుల వృత్తిని తెలియజేశారు. అలాగే యానాదులపై అగ్రకులాల వారు ఏవిధంగా దాడి చేశారో చిత్రించే ప్రయత్నం చేశారు.

'ఊరు' నవలను వసంతరావు దేశ్ పాండే రచించారు. గిరిజనులు అడవి తల్లి ఒడిలో పుట్టి అడవి అందించే వనరులతో బతుకుతుంటారు.. కొంత మంది రాజకీయ స్వార్థపరులు, భూస్వాములు, అధికారులు గిరిజనులను కీలుబొమ్మలుగా చేసి ఆడిరచిన తీరును చిత్రించడమే ఈ నవల ప్రధాన ఇతివృత్తం.

'పునారవాసం' రచయిత అట్టాడ అప్పల్నాయుడు. గిరిజన ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం గిరిజన అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. ఐ.టి., డి.ఏ., గిరిజనుల పేరుతో వివిధ పథకాలను ప్రారంభించి, వాటిలో జరిగే అవకతవకలను, గిరిజనులకు జరుగుతన్న అన్యాయాన్ని ఈ నవల చిత్రిస్తుంది.

'అడవి తల్లి' నవల రచయిత పులుగు శ్రీనివాస్, ఈ నవలలో ఆదివాసీ జీవితంతో పాటు, కొమురం భీము భార్య గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేయడమే ఈ నవల ప్రధాన ఇతివృత్తం.

'ఎల్లి' నవల రచయిత అరుణ. సంప్రదాయం పేరుతో ఒక దిక్కు, ఓలి పేరుతో మరో దిక్కు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న గిరిజన స్త్రీల సమస్యే నవల ప్రధాన ఇతివృత్తం.

'తాండా' నవలను జయశ్రీ మోహన్, ఎస్.మోహన్ రాజ్ 2004లో రచించారు. నాగరిక ప్రపంచానికి దూరంగా తనదైన సంస్కృతితో, సమిష్టితత్వంతో లంబాడీలు జీవిస్తుంటారు. ప్రపంచీకరణ పేరుతో వ్యాపారం తాండాలో ప్రారంభిస్తారు. వ్యాపారం పేరుతో తాండా నామారూపాలు లేకుండా చేయడమే కాకుండా, మానవ విలువలు కూడా లేకుండా ఎలా చేస్తారో తెలియజేయడమే ఈ నవల ఇతివృత్తం.

అలాగే సంచార తెగల జీవితాలను, వారి పద్ధతులను, కట్టుబాట్లను చిత్రించే నవలలు గురించి తెలుసుకుందాం.

'పురుడు' నవలను భూతం ముత్యాలు రచించారు. ఈ నవలలో కథ వస్తువు కరువు. కరువ వల్ల నాగార్జున సాగర్ డ్యాం ఎండిపోతుంది. రైతులుగా వున్న ఆ ప్రాంతా రైతులు ఏ విధంగా వలస కూలీలుగా మారారో ఈ నవల తెలియజేస్తుంది.

'ఎన్నెల నవ్వు' నవల రచయిచ ఏకుల వెంకటేశ్వర్లు, మొట్టమొదటి గిరిజన రచయిత రచించిన గిరిజన నవల ఇది. ఈ నవలలో యానాదుల జీవితాన్ని చిత్రించే ప్రయత్నం చేశారు. అలాగే యానాదుల సమస్యల్ని ప్రధానమైన అంశాలుగా చర్చలోకి తెచ్చారు. అందులో యానాదులపై వివిధ రూపాల్లో కొనసాగే దోపిడిని, వారి పట్ల విప్లవ పార్టీల తీరు తెన్నులను, ప్రభుత్వం యానాదుల పట్ల వ్యవహరిస్తున్న విధానాలను వస్తువులుగా తీసుకొని ఒక కుటుంబాన్ని కేంద్రంగా చేసి కళాత్మకంగా యానాదుల సంస్కృతిని, సమస్యల్ని, అనుభవాల్ని, అనుభూతుల్ని అనేక కోణాల్లో చిత్రించారు.

పెద్దింటి అశోక్ కుమార్ గారు సంచార జాతులకు సంబంధించి మూడు నవలలు రచించారు. వీటిలో 'ఎడారి మంటలు' నవలను గల్ఫ్ వలసల మీద రాశారు.

'సంచారి' లో రాజలింగం అనే వ్యక్తి ఇక్కడి నుండి బ్రతుకు తెరువు కోసం దుబాయ్కి వెళ్ళి అక్కడ జైలుపాలు అయి ఎట్టకేలకు విడుదలై తిరిగి స్వదేశానికి వచ్చి ఏ విధంగా తన జీవనాన్ని కొనసాగించాడనేదే ఈ నవల ఇతివృత్తం. ఈ నవల గంగిరెద్దుల వారి జీవితాలను చిత్రీకరించింది.

'జిగిరి' నవలలో బీబమ్మ, చాంద్`షాదుల్, ఇమామ్లు చుట్టు ఈ నవల నడుస్తుంది. షాదుల్ అంటే ఎలుగుబంటి. నవలా ప్రారంభం నుంచి 'షాదుల్' ని చాలా ప్రేమతో చూసుకుంటూరు. ఆ ఎలుగుబంటి వాళ్ళకు తన జీవితాన్ని ధారపోస్తుంది. కానీ నవల చివర్లో రెండేకరాల ప్రభుత్వ భూమి కోసం ఎలుగుబంటిని వదిలించుకోవాలని చూస్తారు. కానీ ఇమామ్కి ఏ మాత్రం షాదుల్ని విడిచిపెట్టడం ఇష్టం వుండదు. ఈ నవలలో దూదెకులానికి చెందిన వారి జీవితాలను చిత్రించారు.

'గుమ్మెట మోత' నవల రచయిత పాణి. ఈ నవల బుడగజంగంకు సంబంధించింది. ఈ నవల జేజి నాయన, మశమ్మ, వీరప్ప, సుంకమ్మ, ఉలిగప్ప, రామలింగం పాత్రల చుట్టు తిరుగుతుంది. ఈ నవల కథ వస్తువు వలస. శ్రీశైలం డ్యాం కృష్ణా నదిపై కడుతారు. ఆ నది చుట్టూ ప్రాంతాలలో నివసిస్తున్న వారంత వేరే వేరే ప్రాంతాలకి వలస వెళ్ళి తమ జీవనాన్ని కొనసాగిస్తుంటారు. ఉలిగప్ప హైద్రాబాద్లో ఒక యూనివర్సిటిలో పి.హెచ్.డి. చేస్తుంటాడు. తన కులం గుర్తింపు కోసం సంఘం ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తుంటాడు. ఇదే ఈ నవల ఇతివృత్తం.

'బయటి గుడిసెలు' నవలను దేవులపల్లి కృష్ణమూర్తి రచించారు. ఈ నవలలో మొండి, బుడగ జంగాలు వంటి కులాలు వాచ్యంగానూ, దొమ్మరి, ఎరుకల వంటి కులాలు సూచన ప్రాయంగాను వుంటాయి.

ఈ నవల ఇతివృత్తాన్ని పరిశీలిస్తే శ్రీశైలం ప్రాంతంలో కరువు ఏర్పడడం వల్ల బైరి ఎల్లడు, ముత్తి కుటుంబం పందులను తోలుకొని నల్లగొండ జిల్లా, నకిరేకల్లు చుట్టూ ప్రాంతాలలో, చెట్ల మందులు, తాయెత్తులు అమ్ముకుంటు సంచార జీవనాన్ని కొనసాగిస్తుంటారు.

'వలస' నవలను డా॥వి.ఆర్.రాసాని రచించారు. రాసాని సంచార జీవితానికి సంబంధించి అనేక కథలను రచించారు. ఈ నవల కథ వస్తువు ప్రధానంగా కరువు అనే చెప్పాలి. ఈ నవల ఇతివృత్తాన్ని పరిశీలిస్తే చిత్తూరు చుట్టుప్రక్క గ్రామాలలో కరువు ఏర్పడుతుంది. కురవ కులానికి చెందిన బలభద్రి అనే రైతు కరువు ధాటికి తాళలేక

అప్పులపాలై తనకున్న పొలం అమ్ముకొని భార్యాబిడ్డల నెంటపెట్టుకొని కర్ణాటక రాష్ట్రంలోని భద్రావతికి తన లాంటి కొంతమంది ఇతర రైతుల కుటుంబాలతో కలిసి వలస వెళతాడు. అక్కడ గొల్ల దాసే గౌడతో స్నేహం చేస్తాడు. తను రెండెకరాల పొలాన్ని కౌలుకు చేసుకుంటూ ఉంటాడు. అక్కడ అనివార్య కారణాల వల్ల అక్కడి నుంచి పీలేరుకు చేరుకుంటాడు. అక్కడ అల్లుడైన కిష్టప్ప పోడును భరించలేక తిరిగి తమ సొంతూరికి ప్రయాణమవుతారు వృద్ధ దంపతులు.

అలాగే గిరిజన, సంచార తెగల జీవితాలను, వారి పద్ధతులను, కట్టుబాట్లను చిత్రించిన కథల గురించి తెలుసుకుందాం.గిరిజన సంచార తెగలకు సంబంధించిన కథలు దాడి, పయనం, పులుసు, మలుపు, తునికాకు, బొందల గడ్డ, అడవిలో వెన్నెల, చెట్లు కూలుతున్న దృశ్యం, ఉరులు, నిప్పు, కోయకన్నె, సమిధలు, చెంచి, ఇప్పపూలు, కొండఫల, ఆర్తి, చెంచురాణి, భూమికోసం, మూగజీవాలు, అరణ్యపర్వం, రాళ్ళు రప్పలు, జంగుబాయి, నల్లపూసలు మొదలైన కథలు గిరిజన సంచార తెగల జీవితాలను, వారి కట్టుబాట్లను చిత్రించాయి.

వచన కవిత్వంలో కూడా గిరిజన సంచార తెగల జీవితాలను, కట్టుబాట్లను గురించి రచనలు వచ్చాయి. ఈ విధంగా రచయితలు తమ రచనలలో సంచార, గిరిజన తెగల జీవితాలను, వారి కట్టుబాట్లను ఆధారం చేసుకుని రచనలు రచించడం జరిగింది.

**ఆధార గ్రంథాలు :**`


1. అప్పల్నాయుడు, అట్టాడ 1996. పునరావాసం, శ్రీకాకుళం, శ్రీ కాకుళ సాహితి.
2. అప్పారావు, జర్రా 2003, విశాఖపట్నం జిల్లా, గిరిజన విజ్ఞానం, పి.హెచ్.డి. పరిశోధన గ్రంథం.
3. అరుణ, 2001. ఎల్లి, న్యూ సిలబస్ ప్రచురణలు.
4. ఆళ్వారు స్వామి, వట్టికోట, 1985. గంగు, హైదరాబాద్, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
5. అశోక్ కుమార్, పెద్దింటి, 2011. జిగిరి, నయనం ప్రచురణలు, సిరిసిల్ల.
6. అశోక్ కుమార్, పెద్దింటి 2011, సంచారి, చతుర.
7. కేశవరెడ్డి, 1984 అతడు అడవిని జయించాడు. ఆర్మూర్, నందిని పబ్లికేషన్.
8. కేశవరెడ్డి, 1993 చివరి గుడిసె, హైదరాబాద్, హైదరాబాద్ బుక్ ట్రస్టు.
9. కృష్ణమూర్తి, దేవులపల్లి, 2013. బయటి గుడిసెలు, డి.కె. ప్రచురణలు, నల్లగొండ.
10. గంగాధర రావు, కొర్రపాటి 1972, లంబాడోళ్ళ రాందాసు, విజయవాడ, చాయా పబ్లికేషన్.
11. గోపాల కృష్ణమ సెట్టి, నరహరి, 1872. శ్రీరంగ రాజ చరిత్ర, మద్రాస్.
12. దేశ్ పాండే, వసంత రావు, 1995. ఊరు, చతుర ప్రచురణలు.
13. దేశ్ పాండే, వసంత రావు, 1988, అడవి, చతుర ప్రచురణలు.
14. పాణి, 2012. గుమ్మెట మోతస విప్లవ రచయితల సంఘం.
15. భారతి, చిన్నప్ప 1989, సంఘం, హైదరాబాద్, ప్రజా శక్తి బుక్ హౌస్.
16. ముత్యాలు, భూతం 2007 పురుడు. గుంపు సాహితీ సంస్థ, నల్లగొండ.
17. రాసాని, వి.ఆర్. 2016, వలస, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.
18. లలిత, వకుళాభరణం, 2009, ఆంధ్రప్రదేశ్లో విముక్త జాతులు, ఇండియా నేషన్ బుక్ ట్రస్ట్.
19. వెంకటేశ్వర్లు, ఏకుల, 2011. ఎన్నెల నవ్వు, బహుజన కెరటాలు, ప్రచురణలు, ఒంగోలు ` ప్రకాశం.

20. శ్రీనివాస్, పులుగు 1999. అడవితల్లి, హైదరాబాద్, చేతన పబ్లికేషన్.

## స్త్రీవాదాన్ని సమున్నత శిఖరాలెక్కించిన ఓల్గా విముక్త కథలు –పరిచయం

Ch.షారోను కీర్తన II B.Com (CA)
GDC గణపవరం, ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ –534198

పురాతన కాలం నుంచి ఈనాటి మోడ్రన్ కాలం వరకు స్త్రీలకు గుర్తింపు లేదు. పురుషుల వల్ల స్త్రీలు ఎప్పుడు బాధలు పడుతూనే ఉన్నారు. ఆనాడు ప్రేమించమని అడిగితే శూర్పణఖచెవిలుముక్కు కోయించాడు రాముడు కానీ ఈ రోజుల్లో బాలికల వెంట ప్రేమ అని తిరుగుతూ ప్రేమించను అంటే యాసిడ్ దాళ్ళు, అత్యాచారాలు,హత్యలుమరెన్నో చేస్తున్నారు. స్త్రీకి కన్న తండ్రి దగ్గరభద్రత లేకుండా పోయిందికన్నతండ్రులు తోడబుట్టిన అన్నయ్యలు, తమ్ముళ్లు బాలికలపై అత్యాచారాలు చేస్తున్నారు ఇలా ఇంకాఎన్నిఏళ్ళుస్త్రీలు పురుషుల వల్ల బాధలు పడాలి స్త్రీ అనుకుంటే ఏదైనా చేయగలదు.ఆనాడు శూర్పణఖ రాముడి సంతోషం కోరి తాను దూరంగావెళ్లి తననుతాను సౌందర్యవతిగా చూసుకుంది. అంటే స్త్రీ తనని తాను ఓదార్చుకోగలదు. అలాగే కన్న కొడుకు చేత హత్య చేయబడిన రేణుక తనను తాను ఓదార్చుకుని ఆశ్రమంలో మట్టి కుండలు చేసుకుంటూ బ్రతికింది.

రామునివల్ల సీత వాల్మీకి ఆశ్రమానికి వెళ్లి ఒంటరిగా జీవిస్తుంది. లక్ష్మణుని వల్ల ఊర్మిళా ఎంత బాధపడింది. తనకు మాట కూడా చెప్పకుండా 14ఏళ్లు వనవాసానికి వెళ్లిపోయాడు ఆ బాధతో తను కూడా 14 ఏళ్లు ఒక గదిలో బందీలా ఉంది ఆ 14 ఏళ్ళు ఆ గదిలో తనను తాను వెతుక్కుంది. అలాగే గౌతమ మహర్షి వల్ల అహల్యకూడా చేయని తప్పుకునిందా అనుభవిస్తుంది పురుషుల వల్ల స్త్రీలు ఇంకెన్నాళ్లు చేయని తప్పుకు శిక్షలు అనుభవించాలి ఈ మోడరన్కాలంలో కూడా పురుషులు అలాగే వాళ్ళ భార్యలను అనుమానిస్తూ దూరం పెడుతున్నారు. కానీ భార్య తల్లిదండ్రులను వదిలి భర్తేప్రపంచంగా బ్రతుకుతుంది.పురుషులను ప్రేమించే స్త్రీలు ఉన్నారు కానీ స్త్రీలను ప్రేమించే పురుషులు లేరు. పురుషుడు తప్పు చేసిన స్త్రీక్షమిస్తాది. కానీ అలా పురుషులు ఎందుకు చేయలేకపోతున్నారు భార్యలను నిందించడంహత్యలు చేయడం. వీటన్నిటిమీద ఓల్గాగారు స్త్రీవాదం అనే అంశం తీసుకుని రామాయణంలోని పాత్రలనుమనకు చూపించారు.

### సమాగమం

సమాగమం కథ 2003 లోరాశారు. తనని ప్రేమించమని అడిగానందుకు తమ్ముడి చేత ముక్కు చెవులు కోయించి ఆమెను కురిపిగా మార్చాడు రాముడు. తనని ప్రేమించినందుకు అమ్మాయిలు మీద యాసిడ్ దాడులకు దిగుతున్నారు ఈనాటి యువకులు. రాముడి కాలం నుంచి గ్లోబల్ యుగం దాకా స్త్రీలచరిత్ర బాధితుల చరిత్ర. రాముడికి ఒక కారణమమోనిమిత్తమోఉందనుకున్నా ఈనాటి యువకులకిఅటువంటి ధర్మకార్య నిర్వహణ అంటూ ఏమీ లేదు. ఈ రెండు చర్యలు ఒకటి కాకపోయినా వీళ్లను నడుపుతున్న వ్యవస్థ దాని భావజలం కిరాతకమైంది.సమాగమం సీత శూర్పణఖను గురించి ఆలోచిస్తూ రామలక్ష్మణుల క్రూర పరిహాసానికి కురూపిగా మారిందని విచారిస్తుంది.

అత్యంత సౌందర్యవతి అయిన శూర్పణఖకురూపితనాన్ని ఎట్లాజయించిందనేది ఎవరికీ పట్టనివిషయం. జయించడం సరే జీవించే ఉందా? జీవించి ఉన్నట్లయితే ఆ జీవితం ఎలా గడిచింది అనేది కూడా అంతగా ప్రాధాన్యం లేని విషయం. రామాయణానికి శూర్పణకపక్షానవకాల్తాపుచ్చుకునే అవసరం లేదు.ఆ వ్యవధీలేదు. అయితే వాల్మీకిశూర్పణఖపాత్రను అంత తేలికగా గాలికి వదిలేయలేదు. విభీషణుడి చేత రామలక్ష్మణుల చర్యను సమర్థింప చేస్తాడు.

రామలక్ష్మణుల చర్యలను సమర్థించాల్సిన అవసరం వాల్మీకికిఏ కారణ రీత్యా ఏర్పడేటప్పటికీ కురూపిగా మారిన శూర్పణఖజీవితం మాటేమిటనే సంగతి పట్టలేదు. ఓల్గా రామాయణ వాచకంలోని అంతరాన్ని పట్టుకున్నారు. ఈ అంతరాన్ని గుర్తించడం వల్లనే వాచకం మరో తలంలోకి, స్థల, కాలాల్లోకి పరివర్ధిత కావలసిన అవసరం కలిగింది.

రాముడు పరిత్యజించినసీత వాల్మీకి ఆశ్రమంలో ఉంటూ లవకుశలను పెంచుతూ ఉన్నది. పిల్లల ద్వారా అందమైన ఉద్యానవనం గురించి కురూపి అయినా యజమాని గురించి వినిశూర్పణఖేఅని గ్రహించి ఆమెనుశూర్పణఖగాగుర్తించి కలవాలని ఆరాటపడుతుంది.

కథలో సీతశూర్పణఖగురించి ఆలోచించడం ఒక పార్శ్వం అయితే, సీత –శూర్పణఖలకలయిక రెండో పార్శ్వం.శూర్పణఖగురించి సీత సాగించిన ఆలోచన క్రమంలోనే స్త్రీ పురుష సంబంధాలను అర్థం చేసుకుంటుంది "శూర్పణఖనురాముడు అవమానిస్తే రావణుడు తననపహరించి రాముడు మీద ప్రతీకారం తీర్చుకోవాలి అనుకున్నాడు" "పురుషుల పగలూ ప్రతీకారాలూ తీర్చుకోవడానికికే నా స్త్రీలు ఉంది" ఈ అవగాహన తొలిమెట్టు సీత చైతన్యానికి. మామూలు సందర్భంలోనైతే ఈ మాటకేవలం స్త్రీవాద సిద్ధాంత అవగాహన కలిగించేదిగానే మిగిలిపోయేది. విచారించటం అంతా సీతపరంగా సాగటం చేత పితృస్వామ్య వైఖరులను ఆమె అర్థంచేసుకోవడం మొదలు పెట్టింది అనడానికి నిదర్శనం.

పురుషులపగలూ, ప్రతీకారాలు నెరవేర్చుకోవడానికే స్త్రీలు ఉన్నారని పితృస్వామ్య స్వభావాన్ని సీత నిర్ధారించుకున్న తర్వాత సీతా ఆలోచన సాగిన విధానాన్ని ఓల్గా ఇట్లా తెలిపారు. "రావనుడి చెల్లెలని తెలియకపోతే రామలక్ష్మణులు శూర్పణఖ నట్లా చేసేవారు కాదు. రావణుని రెచ్చగొట్టాలనే రాముని అభిమతం అన్వేషణ శూర్పణఖ వల్ల నెరవేరింది"అని తెలుసుకుంటుంది. అదంతా రాజకీయం అని గుర్తిస్తుంది. సీత ఆలోచిస్తుంది. శూర్పణఖకురూపి కనుక ఆమెనుఎవరు ప్రేమించరనీఅమాయకంగానే భావిస్తుంది. ఎవరోనోఒకరుని ప్రేమించటం ఎవరితోనో ఒకరితో ప్రేమించబడడం ద్వారానేస్త్రీల అస్తిత్వం ఉంటుందన్న అవగాహనలో సీత ఉంది.

ఇతరులను ప్రేమించటమే ఈ అతిత్వాలకు సార్థక్యాన్నిచ్చే అంశంగా భావించే స్త్రీల మనస్తత్వానికి సీతా ఒక ఉదాహరణ. కుశలవులు తెచ్చిన పూలను చూసిశూర్పణఖస్థితిని గూర్చి బెంగటిల్లిచివరకు ఆమె హృదయ సౌకుమార్యా ప్రతిఫలానాల ఈ పూలు అని భావించిశూర్పణఖపట్ల తగు సానుభూతిని కూడా ప్రదర్శిస్తుంది శూర్పణఖనుకలిసి మాట్లాడిన తర్వాతనే సీత మరింత సన్నిహితంగా శూర్పణఖనుఅర్థం చేసుకుంటుంది.

శూర్పణఖను ఆమె ఉద్యానవనంలోనే సీత కలుస్తుంది. ఆ సందర్భంలో "నేను సీతను. జనకుని కుమార్తెను. జానకిని. భూపుత్రిని" అంటుంది. ఆత్మాభిమానంగల సీత తాను పరిచయం చేసుకున్న తీరు ఇది. రాముడు ప్రరిత్యజించాడన్న వాస్తవం సీతను వెంటాడుతూనే ఉంది. రాముడి భార్యను అని చెప్పుకోవడం విశేషం.శూర్పణఖ" మరి శ్రీరాముడు" అని అడిగినప్పుడు పరిత్యాజించిన విషయాన్ని చెబుతుంది.

" నీ జీవితం ఎలా ఉంది" అని శూర్పణఖను సీత అడిగిన ప్రశ్న సరళమే. కానీ సమాధానమే జటిలం. శూర్పణఖవనమంతా అందంగా, ఆనందంగా ఉందని చెబుతుంది. సీతదిశూర్పణఖతనకు కురూపితనాన్ని భరించగలుగుతుందిఅనే సందేహం, ఆందోళన.ఆనందాన్ని పొందగలిగాను అని చెప్పగల తెగువనుప్రదర్శిస్తుంది. తన సౌందర్యరాహిత్యాన్ని జయించడానికి శూర్పణఖచేసిన యుద్ధం గురించి చెబుతూ ప్రకృతికి రూపకరూప అనే తేడా లేదని గ్రహించడానికి చాలా కష్టపడ్డాను. అనేక ప్రాణులను గమనించాను.స్తబ్దతచలనంలోనీ ఏకరూపతను గమనించాను. రంగుల రహస్యాలు కనుగొన్నాను. ఈ విషయంలో నాకు గురువు ఎవరూ లేరు. నాకు నేనే సాధన చేశాను. ప్రకృతిలోని ప్రతి అణువును శోధించాను. ఆ శోధనలో నా కళ్ళే మారిపోయాయిఅన్నాశూర్పణఖప్రకృతిలో గుణాలన్నీ ప్రకటిస్తుంది. ప్రకృతిలో భాగం కావటం అంటే సంస్కృతిని నిరాకరించడం. నిరసించటంగా అర్థం చేసుకోవాలి. ఈ సంస్కృతి పురుష నిర్మితం. అందుకే నిరసన.

సమాగమం కథ సౌందర్యం కురూపితనం అనే జంట ప్రత్యర్థి భావాలను అర్థం చేయించే కథగా ప్రారంభమై రాజ్య స్వభావాన్ని అర్థం చేసుకునేదిగా వ్యవహరిస్తుంది. అంతేకాదు సీత విచారించినస్థితిలో శూర్పణఖలేకపోగా సీతను ధైర్య స్థితిలోకి తెచ్చేందుకు దోహదం చేసిన పాత్రగా నిలుస్తున్నది. ఇక్కడే మరొక మాట కూడా చెప్పవలసి ఉంది. శూర్పణఖప్రకృతి స్వీకరణ సంస్కృతి నిరాకరణ అనే ద్వంద్వాలమధ్య తనను తాను అర్థం చేసుకుంది. ఎందుకంటే స్త్రీవాదం తొలి మలిదశలో వచ్చిన సాహిత్యం ప్రతిఘటన సంఘర్షణలను ప్రతిఫలించింది. ఇప్పుడున్న దశలో ఇతరులతో సంఘర్షణగాకాకుండా తమలో తామే సంఘర్షణగా వ్యక్తం అవుతున్నది. ఫలితంగా అనేక అంశాలను నిశ్శబ్దంగా నిరాకరిస్తున్నారు.ఈ కథలోని పాత్రలు చాలా ప్రత్యక్షంగానే తమ బాధలకు మూలమైన వ్యవస్థతో సంఘర్షణకు దిగవచ్చు.కానీ సంఘర్షణను ఉపహరించుకున్నాయి.ఈ ఉపసంహరణ తెగల పెనుమార్పుడ్ని తెలుగుసాహిత్యం అతిత్వరలోనే గ్రహిస్తుంది.సంఘర్షణను ఉపసంహరించుకోవడం కూడా స్త్రీవాదవ్యూహంలో భాగమే.

## మృణ్మయనాదం

మృణ్మయనాదం కథ అహల్యకు సంబంధించింది.ఆనాదంలో సీత గొంతుఅంతర్భాగం.సీతా వైవాహిక జీవితంలోకి ప్రవేశించి దాంపత్యం, ప్రేమ మాధుర్యాలను అనుభవిస్తూ రాముడు ద్వారాఅహల్య గురించి వింటుంది. రాముడు సౌందర్యం మాటున సౌశీల్యంలేదని తెలిశాకనాకు చాలా బాధ కలిగిందని చెప్పటం అహల్య పై ఆసక్తి పెరగడానికి ఒక కారణం. సౌశీల్యంలేదంటే అర్థం ఏమిటని రాముడిని అడగలేకపోవడం రాముడు సీత నువ్వు ఇంకా చిన్న పిల్లవు. నీకు అర్థం కాదు. అసలు అలాంటి విషయాలు నువ్వు వినకూడదు. మాట్లాడకూడదు అని అంటాడు.

రాముడే కాదు ఏ పురుషుడు ఇట్లాంటి విషయాలను మాట్లాడనివ్వడు. మాట్లాడడం ద్వారా సత్యం వాస్తవం రెండూ బయటకు రాగల అవకాశం ఉంటుంది. మౌనం లోకి నిశ్శబ్దంలోకి స్త్రీలను నెట్టి వేయడం జరుగుతుంది. సీతను మాట్లాడనివ్వకపోవడం ద్వారా రాముడు చేస్తున్నదదే.

అయితే అహల్య సౌశీల్యవతికాదని ఇతరులు అనడానికి జీర్ణించుకోలేని సీతకు కౌసల్య మాటలు ఊరట ఇస్తాయి. కౌసల్య అర్థం చేసుకోవడానికి కారణం తాను కూడా స్త్రీ కావడం వల్లనే. కౌసల్య అహల్యను శాపగ్రస్తగా పేర్కొని ఆమె పట్ల సానుభూతిని ప్రకటిస్తుంది. ఒక రకంగా ఇది కథకు పూర్వ రంగం. సౌశీల్యవతికాదని రాముడు అనడం పట్ల సీతకు అభ్యంతరం ఉంది.

జరగాల్సిన పట్టాభిషేకం ఆగిపోయి వనవాసానికి వెళ్ళినప్పుడు రాజకీయ అంతరాయం లేకుండా రాముని ప్రేమ పూర్తిగా తన సొంతం అవుతుంది అని ఆనందపడే సమయంలోనూ సీతకు అహల్య గుర్తురావడం ఆమెలో ఒక నిరంతర సంభాషణ జరుగుతున్న దనడానికి గుర్తు. సీత హల్యను కలిసిన సందర్భంలోనే అహల్య మనోగతం తెలుస్తుంది. ఇంద్రుడు నన్ను వాంఛించాడు. స్త్రీ– పురుషుల భోగ్యవస్తువు అని అందరూ అనుకున్నట్లే అతను అనుకున్నాడు. నేను అతనికి లోబడనని చీకటిలో నా భర్త వేషంలో వచ్చాడు. అతను నా భర్త కాదని నేను గ్రహించానా లేదా? లోకంలో అనేక మందిని వేధించే ప్రశ్న ఇది. నా భర్తకుమాత్రం ఆ తేడా లేదు. నాకు తెలిసిన తెలియకపోయినా ఆయన ఒకటే. ఆయన వస్తువు తాత్కాలికంగా నైనా పరాహస్తగతమైంది ఈ మాటలు అహల్యవి.

స్త్రీని పురుషుడు తన వ్యక్తిగత ఆస్తిగా వస్తువుగా భావించి ఆమెపై అధికారం యజమానిత్వం కలిగి ఉంటుందన్న దృక్పథంలో విభేదిస్తుంది అహల్య. మారువేషంలో వచ్చిన ఇంద్రుడికి కానీ ఆయన వంచకు కానీ దోషమంటలేదు. గౌతమ ముని శపించడం వేరే కథ.పరహస్త గతం అయింది అన్న భావంలోంచే మైల,శౌచం, పవిత్రం,అపవిత్రం, శీలం, అనేవి స్త్రీలపరంగా వ్యాఖ్యానించబడుతున్నాయి.సెక్సువాలిటీకిఈ విధమైన అవమానం జరగడం ద్వారా న్యూనతకుగురయ్యే పరిస్థితి. ఇంద్రుడికి అంటని దోషం అహల్య వెంట వచ్చింది.

మగవాళ్ళందరూ ఒకటే సీత భార్యల విషయంలో అని నిర్ధారించి చెప్పినా అహల్యను ఏదో ఒక మేరకు సీత సందేహిస్తుంది. సౌశీల్యవతికాదేమోనని.సత్యసత్య విచారణ ఏదీ జరపకుండా స్త్రీలను ఆమోదించే స్థితి అటువంటి సమాన సాంస్కృతిక జీవన విధానం ఇంకా ఏర్పడలేదు కనుక అహల్య అడిగిన ప్రతి ప్రశ్నకు ప్రసంగీకత ఎక్కువ అంటుంది.

సౌశీల్య వతి అవునా కాదా అని విచారణకు దిగటం కంటే ఏదో ఒక నమ్మకమే నయమంటుంది అహల్య. అంతే కాదు ఆమె నాలా మాట్లాడే స్త్రీలను భరించడం కష్టం సీత నేను తప్పు చేశాను అని ఒప్పుకుంటే భరిస్తారు. పాపానికో ప్రాయశ్చిత్తం ఉంటుంది. తప్పు చేయలేదని వాదిస్తే నా మీద జాలి పడతారు. అన్యాయంగా దోషం ఆరోపించారని నా పక్షం వహిస్తారు. కానీ నా తప్పులతో మీకేమిటి సంబంధం? అదివిచారించే హక్కు అధికారం మీకు ఎవరికీ ఇచ్చారంటే మాత్రం ఎవరూ సహించరు తన మీద తనకు ఉండాల్సిన అధికారాలను గురించి అహల్య

చేస్తున్న ప్రకటన ఇది. ఇతరుల నిర్వచనాలు నిర్దేశాలు ఆ దేశాలు వీటికి లోబడి ఉండటమే. తనపై తనకు గల హక్కుల్ని నింపుకునేందుకు యాత్నించినప్పుడు స్త్రీలకు వ్యవస్థ నుండి అనేక సవాళ్లు ఎదురవుతాయి? అహల్య మాటల్లో నీ అర్థ స్పష్టత స్త్రీవాద దృక్పథానైశిత్యానికి కూడా ఒక సూచిక.

తమపై సమస్త అధికారాలు తమకే ఉండాలని ఆకాంక్షించే స్త్రీలకు బలమైన ప్రతినిధులుగా ఈ కథలోని అన్ని పాత్రలు నిలబడతాయి. ఈ పాత్రలన్నిటి దృక్పథ బలమే సూత్ర పాత్ర సీతకు చేకూరిన బలం ఇతరులఅధికారానికి లోబడకుండా జీవించమంటే సమానత్వాన్ని కోరటం కాదు పొందటం. సీత అహల్యను అడిగిన ప్రశ్న అధికారం గౌతమ మహర్షికి కూడా లేదా?అని లోకం ఆయనకు అధికారం ఇచ్చింది. నేను ఇవ్వలేదు. నేను ఇవ్వనంతవరకు నామీద అధికారాన్ని పొందలేరు ఈ కథల సారమూసారాంశము అదే.

గౌతమ మహర్షి మిమ్మల్ని పరిత్యాదించారు అన్న సీత మాటకు ప్రతి స్పందిస్తూ పాపం నన్ను పోగొట్టుకున్నాడు అని జాలి పడింది. నీతి ధర్మ మూలాలను తెలుసుకోవడంలో అహల్య సాధించినది తక్కువేమీ కాదు. అస్తిత్వం గురించి ఈ ఆలోచన అహల్య తనపై అధికారాన్ని తానే నిలుపుకున్న ఉదాహరణ ఆ అనుభవం నుంచి సీత కూడా బయట నుంచి వచ్చే అధికారానికి లొంగని సీతగా రూపొందుతుంది. తన లోపల తనమీద తనకున్న అధికారపు శక్తిని మొదటిసారిగా సంపూర్ణంగా అనుభవించింది అని వోల్గా సాధికారిక అస్తిత్వం గల స్త్రీలు ఎట్లా రూపొందుతారో రామాయణం కథలోంచి వెలికి తీసి చూపారు.

## సైకతకుంభం

సైకతకుంభం కథ స్త్రీల పాతివృత్యం అనే పురుష నిర్మిత భావనలోని డొల్లతనాన్ని వెలికి తీసి చూపిన కథ. అత్యంత శక్తివంతంగా తాము జుట్టు అల్లబద్దాపాతివృత్యాన్ని నిరసించడం ఆక్షేపనా తెలుపటంతో ఆగిపోతే ఇది మామూలు స్త్రీవాద కథగా మారేది. రేణుక లేవనెత్తిన ప్రశ్నలు అవి కలిగించే సందేహాలు చిన్నవి కావు.ఆభావనకు బలాన్ని ఇచ్చే మౌలిక అంశాలను రేణుక నిశితంగాఅర్థం చేసుకోగలుగుతుంది. తాను అర్థం చేసుకోవటమే కాదు సీతకు భావిజీవితంలో ఎదురవ్వబోయే అవమానాన్ని దీటుగా ఎదుర్కొని నిలబడగలిగే ధీశక్తిని ఇస్తుంది.

భర్తల గురించి కుమార్ల గురించి నాకు తెలిసినట్లు మరెవరికీ తెలియదు అంటుంది రేణుక. ఆమెతో ఈ మాటలు పలికించిఊరుకోలేదు ఓల్గా. ఆమె నవ్వు నురగలై తేలుతుంది అని చిన్న వ్యాఖ్యని జోడించారు. రేణుక నువ్వు చాలా అర్థాలు ఉన్నాయని కథ మొత్తం చదివాక తెలుస్తుంది. ఒక సందర్భంలో రేణుక ఇలా అంటుంది సీతతో తండ్రి చెప్పింది న్యాయమా అన్యాయమా అని ఆలోచించకుండా గుడ్డిగా పాలించడమే ఆర్య ధర్మం. నాకుమారుడు అదే చేశాడు. ఆ పనే తాను చేస్తానని దేశంలోని ఇతర జాతులలో కూడా ఆర్య ధర్మాలు స్థాపిస్తానని నీ భర్త నాకుమారుడికి వాగ్దానం చేశాడు పాతివ్రత్యం అన్నా భావనకు మూలమైన ఆర్య ధర్మాన్ని విమర్శకు పెడుతుంది. ఇది ధర్మం పేరిట సాగుతున్న దౌర్జన్యంగాగుర్తించి దానిని తృణీకరిస్తుంది.

భార్య ప్రాతివృత్యం పై పట్టువదలని ముముక్షులను కూడా వదిలిపెట్టలేదు. ముముక్షువు అనే మాటలోనే పదును తీక్షణత గమనించదగ్గది. సన్యాసులు అని అంటుంది.సైకత కుంభం ప్రతి స్త్రీ దగ్గర ఉండాల్సిన అవసరమేముందో సీతఅమాయకం గానే అడుగుతుంది . తమ పాతివృత్యాలు ఈ సైకత కుంభం లాంటివని తెలుసుకుంటే వాళ్ళు నిశ్చింతగా బ్రతకగలుగుతారు అనేది రేణుక నిర్ధారించి ప్రకటిస్తున్న సత్యం. భర్తల సందేహ, అనుమానాలకు గురైన మరుక్షణమే నైతిక సంక్షోభంలో పడవలసి వస్తుంది. ఈ సంక్షోభం స్త్రీలకు తీవ్ర మానసిక సంఘర్షణను ఆత్మ వేదననుమిగిలిస్తుంది. అనుమానితులగా మిగలటం అని దుస్థితిలోకి నెట్టు వేయబడతారు . ఇది వారి ఆత్మబలాన్ని దెబ్బతీస్తుంది.తాము పతీతలం కాదని నిరూపించుకోవలసి వస్తుంది.

రేణుక చెప్పిన మాటలు సీతకు అర్థం కాకఅయోమయానికి గురవుతుంది. అందుకే రేణుక అంటుంది. ఈ కొండ చేయటానికి ఎంతో ఏకాగ్రత కావాలి. నా ఏకాగ్రత గురించి తెలియని వాళ్లంతా నా పాతివృత్యంతో ఇసుకకుండా తయారు చేస్తున్నాను అనుకున్నారు. నా పాతివ్రత్యానికి ఏమీ లోపం లేదు గనుక అనుకోని మని నేను ఊరుకున్నాను. ఏకాగ్రత ఎప్పుడైనా భగ్నం కావచ్చు.కారణం ఏదైనా కావచ్చు.

నా విషయంలో ఒక పురుషుడు కారణమయ్యాడు. ఆ పురుషుని చూపినంత మాత్రానే నా పతివ్రత్యం భంగపడిందని నా భర్త ఆగ్రహించాడు భర్త అగ్రహం రేణుకను చంపమని ఆదేశంగా మారింది. రాముడిలాగే పరుశరాముడు కూడా పితృవాక్పరి పాలనాదక్షుడు. తండ్రి మాట విని తనను చంపబోయిన కొడుకుని వ్యవస్థధర్మంలో భాగంగానే అర్థం చేసుకుంటుంది రేణుక. భర్తకు, కుమారుడికి మానసికంగా దూరమైంది.

రేణుక అనుభవం ద్వారా గ్రహించిన సత్యాన్ని సీతకు చెబుతుంది భర్త తప్ప వేరే ప్రపంచం లేదనుకుంటారు స్త్రీలు. నిజమే. కానీ ఏదో ఒక రోజు భర్త తన ప్రపంచంలో నీకు చోటు లేదంటాడు. అప్పుడు మనకు ఏ ఆధారంఉంది. పుత్రులకు జన్మనివ్వటమే జీవిత గమ్యం అనుకుంటాం. ఆ పుత్రులు పురుషుల వంశాంకురాలై మనం గ్రహించే లోపే మన చేయి వదిలి తండ్రి ఆధీనంలోకి వెళ్తారు. లేదా వారే మన జీవితాలకు శాసనకర్తలవుతారు. ఎందుకు పిల్లల్ని కనటం. ఇది నాకు అనుభవమైన అంతా కఠోరంగా మరి ఇంకెవరికి అవ్వదు ఈ అనుభవిక సత్యాన్ని సంపూర్ణంగా విశ్వసించడం చేతకు సాధ్యం కాలేదు.

సీతకు ఎన్నో ప్రశ్నలు. ఎన్నోసందేహాలు, స్పష్టపడని అంశాలు. ఒక దశలో రేణుక చెప్పిన మాటలు స్త్రీలకు హానిచేస్తాయి కూడా అంటుంది. సీత విశ్వసించని విషయాలు సందేహించిన అంశాలు అన్ని తనకు అనుభవం కలిగిన తర్వాత పటాపంచలవుతాయి బిడ్డలు తమ తండ్రేవుడ్ అని ప్రశ్నించే సందర్భం, భర్త నీ పిల్లలకు తండ్రి ఎవరని ప్రశ్నించే సందర్భం కొందరు స్త్రీల జీవితాల్లో వస్తుంది సీతా అప్పటి వాళ్ళ స్థితి తలుచుకో నా మాట నీకు అర్థం అవుతాయి అంటుంది.

రేణుక చెప్పినట్లుగానే సీతకు ఆ సందర్భం ఎదురవుతుంది.

పిల్లలు తండ్రి ఎవరని అడగటం, క్షత్రియులమేనా అన్న ప్రశ్నలతో మొదలై సీత తనని తాను మునుపటికన్నా ఎక్కువగా అర్థం చేసుకునే వీలుని కల్పిస్తుంది. తాను ఏం చేసినా చివరకు పిల్లలను వదులుకోవలసి రావటం, వారిపై తనకు అధికారం లేదని గ్రహించటం, రాముని దగ్గర ఉన్న రాజ్యం,రాముడు ఆ రాజ్యాన్ని వదులుకోవడం, పిల్లలు కూడా తనకోసం రాజ్యం వదలక పోవడం ఇతను ఆలోచింపచేస్తాయి.

అటు భర్త ప్రేమలోనూ, ఇటు పిల్లలపై ప్రేమలోను తనకు అధికారం లేకపోవడం సీత ఈ రెండిటిని స్వచ్ఛందంగా వదులుకోవడానికి కావలసిన మానసిక సంసిద్ధతనిచ్చాయి. ఆ మేరకు మానసిక దృఢత్వాన్ని ఆమె పొందుతుంది. రేణుక బాధ అర్థం అయ్యాక సీత ఇలా అనుకుంటుందిరాముడు అగ్నిపరీక్ష కోరిన రోజు, అరణ్యాలకు పంపిన రోజు రేణుక చేసిన సైకత కుంభం గుర్తొచ్చింది. అహల్య, రేణుక, తను అందరం అనుమానితులమే,అవమానితులమే అని గ్రహిస్తుంది.

ఈ గ్రహింపే ఆమె చైతన్యానికి మూలం. అటు రాముడికి ఇటు పిల్లలకు అర్థం కాని సీత, రాముని,పిల్లల్ని, తనను, వ్యవస్థను, అర్థం చేసుకోవాల్సిన మేరకు అర్థం చేసుకుంది. తన అనుభవం మేరకు తాను ఎలా ఉండాలని నిర్ణయించుకుంది. కాబోయే భూపాలకులుగా సీతను అర్థం చేసుకోకుండానే మిగులారు పిల్లలు. పిల్లల కోణంలోంచి తండ్రి చెప్పినట్లుగా తల్లి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడం పిల్లలకు బాగానే ఉంటుంది. ఎటువచ్చి సీతకే ఆ నిరూపణపట్ల పూర్తి వ్యతిరేకత. అదే ఆమె మూర్తిమత్వం.

**విముక్త**

నా చుట్టూ ఉన్నవారిలో నాకున్న సంబంధం లోని అధికారాన్ని గుర్తించినప్పుడు సమస్తం తెలిసిన భావం కలిగింది సర్వదుఃఖాలకు మూలం అధికారం అక్క. ఇంకొక చిత్రం తెలుసా? ఈ అధికారాన్ని మనం పొందాలి వదులుకోవాలి నేను ఎవరి అధికారానికి లొంగను. మా అధికారంతో ఎవరిని బంధించను. అప్పుడు నన్ను నేను విముక్తం చేసుకున్న భావన నాలో ఇక ఒకే ఆనందం అంటుంది ఊర్మిళ. ఊర్మిళ నిద్రపోలేదు.

నిత్య జాగృతవస్థలో ఉండి తనని తాను వెతుక్కుంది. రాణి వాసాలలో జరిగే సమస్త విధులు ఎరిగిన లౌకిక వ్యవహారాల్లో సమర్థత గల ఊర్మిలకు 14 ఏళ్ల కాలం పట్టింది. అరణ్యవాసం నుంచి తిరిగి వచ్చాక ఊర్మిళను కలిసినా సీతకు తన అనుభవ సారాన్ని వివరిస్తుంది. ఆ మేతనకు ఇతరులకు గల సంబంధాలను విశ్లేషించుకుంటుంది ప్రతి ఒక్క సంబంధాన్ని మన తండ్రి, నీవు, లక్ష్మణుడు,రాముడు, కౌసల్య ఇలా అందరితోటి నా సంబంధపు సారాంశం ఏమిటని పొరలు విప్పి చూసాను అంటుంది. ఫలితంగా అన్ని సంబంధాలను పునర్నిర్వశించుకోకలిగింది. అంతే కాదు న్యాయాన్ని ప్రశ్నించగల విజ్ఞతను సంపాదించుకుంటుంది. ఆ విజ్ఞత వల్లనే నీ మీద అధికారాన్ని నువ్వే తీసుకో. ఇతరులపై అధికారాన్ని వదులుకో. అప్పుడు నీకు నువ్వు చెందుతావు. నీకు నువ్వు దక్కుతావు. మనకు మనం మిగలటం అంటే మాటలు కాదు. అక్క నా మాట నమ్ము." అని పలికిన ఊర్మిల మాటలు విన్న తర్వాతనే సీత తనకు రాముడిపై గల అధికారాన్ని రాముడికి తనపై గల అధికారాలను వదులుకోగల మనోనిబ్బరాన్ని పొందుతుంది. ఈ మనోనిబ్బరం స్త్రీలు పొందలేక పోవడానికి కారణం భార్యాభర్త సంబంధాల్లోని అధికార అధికారాలే.

ఊర్మిళా సీతతో చెప్పిన మాటలు సీతకు పరిత్యాగం తర్వాత అర్థమయ్యాయి. అనుభవంలోకి వచ్చాయి. అనుభవం ఒక ఆలోచనగా మారింది.అది ఒక ప్రశ్నగా మొలకెత్తుతుంది. రాముడి నుంచి తనకు విముక్తి ఎప్పుడు దొరుకుతుంది? అన్న ప్రశ్నకు సమాధానం రాముడి దగ్గర లేదు అది సీత దగ్గరే ఉందని గ్రహించగల చైతన్యమై తన విముక్తికి దారి. తాను లేకుండానే రాముడు అసల మీద యాగం ఎట్లా చేస్తాడు అనేది సీత సమస్య కాదు. అది రాముడి సమస్య రాముడు సమస్యకు సీత ఇవ్వగల పరిష్కారం ఉండదనేది ఊర్మిల నిష్కార సమాధానం ప్రతి పరీక్ష నిన్ను రాముడి నుంచి విముక్తం చేయడానికి.

యుద్ధం చెయ్యి. తపస్సు చెయ్యి. లోపలికి చూడు నీ వనే యథార్థం కనబడేదాకా చూడు ఊర్మిళ ప్రోద్బలం వల్లనే సీతా తనలో తాను సంకర్షిస్తుంది. దానిని అధిగమిస్తుందిసీతను రాముడు స్వీకరిస్తాడు. కానీ నిండు సభలో నిర్దోషి అని ప్రకటించుకోవాలని నిబంధనను వాల్మీకి ద్వారా విన్న తర్వాత సీత తనకు అంత అవసరం లేదని ప్రకటిస్తుంది. ఈ కథ రాముడి నుంచి పిల్లలనుంచి విముక్తమైన సీత ఆత్మస్థైర్యం గురించి మాట్లాడుతుంది.

## ఆధునిక సాహిత్యంలో కరువు-ఒక పరిశీలన



డా.గుండూరు వెంకట రమణ,తెలుగు శాఖాధ్యక్షులు
S.CH.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,
ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-534198
మొబైల్: +91 9000418264

ఆధునిక సాహిత్యంలో సామాజికాంశాల పట్ల స్పృహ,చలనం ఉన్న రచనలు ఎక్కువగా కనిపిస్తాయి.అలా చూసినప్పుడు ప్రాంతీయతా చైతన్యంతో రాసిన రచనలు కూడా ఎక్కువనే చెప్పాలి.ఆధునిక రాయలసీమ సాహిత్యంలో ప్రాంతీయతా చైతన్యం బహుశా రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ 'పెనుగొండ' అన్నపాటతో ప్రారంభమైందని వల్లం పాటి వెంకట సుబ్బయ్య గారి "ఆధునిక కవిత్వంలో రాయలసీమ చైతన్యం" అనే పుస్తకం చదివితే మనకు అర్థమవుతుంది.

**'పెనుగొండలక్ష్మి'– పుట్టపర్తి నారాయణాచార్యులు:**

గత వైభవం వద్దనే ఆగిపోకుండా, వర్తమాన దైన్యం వద్దకు వచ్చిన కావ్యం పుట్టపర్తి నారాయణాచార్యుల **'పెనుగొండలక్ష్మి'**.ఈ కావ్యాన్ని 1930 ల ప్రాంతంలో రాశారు.

పుట్టపర్తి నారాయణాచార్యుల 'పెనుగొండలక్ష్మి',రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ 'పెనుగొండ'అనే ఈ రెండు కావ్యాలు 20 శతాబ్దపు పూర్వభాగంలో రాయబడ్డాయి. వీటిలో ప్రస్తుతం'పెన్నేటి పాట'లో ఉన్న దైన్యస్థితి కనిపించదు. ఆనాడు ఈ పెనుగొండ ప్రాంతం ఈ నాటిలా కరువు సీమకాదని విద్వాన్ విశ్వం 'పెన్నేటిపాట' పీఠికలో రాళ్ళపల్లి వారు పై విషయాన్ని స్పష్టం చేయడం గమనించదగింది.

పెనుగొండ పక్కనే ఉన్న 'భోగసముద్రం' అన్న చెరువు (దీన్ని బాబయ్య చెరువని కూడా అంటారు)ఎప్పుడూ నిండుగా ఉండేదట. కొండమీద నెమళ్ళు, జింకలు, ఇతర జంతువులు పుష్కలంగా ఉండేవట. తన చిన్నప్పటి పెనుగొండను తలుచుకొని పుట్టపర్తి వారు "వర్షాకాలంలో ఆ సౌందర్యం వర్ణనాతీతం" అంటూ "ఈనాడు ఆ కొండ కట్టెల కోసం బీడుగా మారిపోయిందని" వాపోయారు. 'పెనుగొండలక్ష్మి' లో పెనుగొండ కరువు కాటకాల ప్రాంతంగా కనిపించకపోవటానికి కారణం ఇదే.

పుట్టపర్తి **"మేఘదూతం"**లో మొదటిసారిగా సమకాలీన రాయలసీమ జీవితానికి సంబంధించిన నెగిటివ్ అంశాల ప్రస్తావన బలంగా వినిపిస్తుంది. అక్కడి జీవితాన్ని ఇలా వర్ణించాడు.

"క్షామపీడిత గాత్రములు వణుకాడ

నీ మొగము వీక్షింత్రు నీరదను

తెలుగుప్రజ"అన్నాడు ఇక్కడ తెలుగు ప్రజ అన్నమాట రాయలసీమప్రజలు అన్న అర్థంలో వాడబడింది. అంతేగాక ఆధునికకాలంలో ఫ్యాక్షన్ హింసనూ కరువును కలిపి రేనాడును గురించి పుట్టపర్తి ఇలా అన్నారు.

"పొడిచికొన నేలపై పడుడు రక్తమేకాని

అరుదుగా మేఘజాలమా నేలపై పడును

రాయలసీమలో"... ఆధునిక సాహిత్యంలో సామాజిక సాంస్కృతిక విశ్లేషణ పుట –58

**అమృతం కురిసిన రాత్రి–దేవరకొండ బాలగంగాధర తిలక్**

ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవిత్వోద్యమానికి ఒక విశిష్ట స్థానం ఉంది. అభ్యుదయ కవిత్వంలో ఓ మైలురాయి అమృతంకురిసిన రాత్రి. దీన్ని తిలక్ రాశారు. బెంగాల్లో 1941లో అనావృష్టి. తుఫానులు, యుద్ధాలవల్ల క్రమంగా కరువు పరిస్థితి ఏర్పడింది. ఇది మూడు సంవత్సరాల పాటు కొనసాగడంవల్ల భయంకరమైనఅంటువ్యాధులు వ్యాపించాయి.సూమారు 10లక్షలమందికి పైగా మరణించారు.దాదాపు 1945 వరకు అదే పరిస్థితి.

తిలక్ 'భూలోకం' అనే కవితలో ఈ బెంగాల్ కరువు దృశ్యాలను చిత్రీకరించాడు.

"వంగదేశ క్షామం యిది

వ్యంగ్యభాష క్షేమంయిది

పరప్రభుత్వ దానం యిది

ధనికలోక ధర్మంయిది". అ.కు.రా. భూలోకం –33

బెంగాల్ రాష్ట్రం కరువులో చిక్కుకుంది వ్యంగ్యభాష అంటే ఆంగ్లేయుల భాష. వారికి ఏ దయా దాక్షిణ్యాలు లేవు.పరప్రభుత్వపాలనలో ధనికులు మాత్రమే బతికే,రాజ్యమేలే రాజ్యమని బ్రిటిషుప్రభుత్వదారుణాలను ఎత్తిచూపాడు.

బెంగాల్ ప్రాంతమంతా ఏ దారిలో చూసినా శవాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి. అస్థి పంజరాలు ఎక్కడ చూసినా పడిపోయాయి.తిలక్ 'భూలోకం' కవితలో

"కూడులేని లోకం యిది

గుండెలోతు తాపం యిది

సోమయాజి శాపం యిది

పెద్దలున్న మిద్దెలున్న పాపంయిది

ఇది భూలోకం అబ్బీ – యిట

అస్థిమూల పంజరాలు

ఆర్తరావ మందిరాలు

పలుకలేని గులకరాళ్ళు"–**అమృతం కురిసిన రాత్రి–భూలోకం – తిలక్. 34**

మైదానాలన్నీ మృత్యుమయమయ్యాయి. తినడానికి తిండిలేక, తాగడానికి నీళ్ళులేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చనిపోయారు. బెంగాల్ కరువు ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేసింది.

**త్రిపురనేని గోపిచంద్**ఓ సందర్భంలో కరువు గురించి ఇలా వర్ణించాడు.

“మలమల మాడు పొట్ట, తెగమాసిన బట్ట, కలంతపెట్టగా విలవిల యేడ్చుచున్న నిఋపేదకు జాలిని జూపకుండ, నుత్తల పడిపోయి, జీవరహితంబగు బొమ్మకు నిండ్లువాకిళుల్ పొలమును బుట్రనిచ్చెడు ప్రబుద్ధ వదాన్యాల నిచ్చమెచ్చెదన్”.అనియూబెళ్ళూరి శ్రీనివాసమూర్తి 1954లో**“తపోవనము”**అన్న ఖండకావ్యంలో **“గంజికేంద్రము**”అన్న ఖండిక ఆనాడు సంచలనం రేపింది.

1948-53 మధ్య రాయలసీమలో వచ్చిన కరువు కాలంలో తిండిలేని వారికోసం ప్రభుత్వం, రామకృష్ణమిషన్ వంటి స్వచ్ఛంద సంస్థలూ, కమ్యునిష్టు పార్టీవంటి వామపక్ష పార్టీలు ఎన్నో గంజి కేంద్రాలను నడిపాయి. అవి లేకపోతే ఎన్నొ వేలమంది ఆకలితో చనిపోయి ఉండేవారు. **గంజి కరువు**మొదటిగా సాహిత్యంలో పరిచయం చేసిన గౌరవం **బెళ్ళూరి శ్రీనివాసమూర్తి**కే దక్కుతుంది.

శ్రీనివాసమూర్తి తన ‘తపోవనము’ కావ్యంలో ఇలా అన్నాడు.

కనుడోయి యిటు గంజి కేంద్ర మిటులాకర్ణింపు డాక్రందన
ధ్వని హస్తంబుల మట్టి పాత్రలు వహింయింపన్ దీన భావంబులా
నన సీమన్ వహియింపగా ముసురు చున్నారెంత దారిద్ర్యమీ
జనతన్ ద్రింగగవేచి యున్నయది దుష్కలంబు ప్రాప్తింపగన్

పై విధంగా గంజి కేంద్రాలను హృదయ విధారకంగా వర్ణించాడు.

**‘రాయలసీమ రైతు’ బైరపురెడ్డి నారాయణరెడ్డి:**

గంజి కరువును గూర్చి బెళ్ళూరి శ్రీనివాసరావు రాసింది ఒక ఖండిక మాత్రమే. సంపూర్ణ కావ్యాన్ని రాసిన గౌరవం బైరపురెడ్డి నారాయణరెడ్డికి దక్కింది.ఇతని ‘**రాయలసీమ రైతు**’అన్నకావ్యం 1976లో ప్రచురించపబడింది. రాయలసీమ రతనాలసీమ కాదు. ఈ ప్రాంతం కరువు కాటకాలకు నిలయం. నా “యాభై ఏళ్ళ అనుభవంలో సమృద్ధిగా పంటలు పండిన కాలమును నేను చూడలేదు”అనగలిగినంతగా సీమ జీవితాన్ని గురించి తెలిసినవాడు.“ఆనాటి విషాదానుభవాలే ఈ కావ్యానికి ప్రేరణనిచ్చినవి”అని అంటాడు కవి.

రచయిత కావ్యవస్తువైన కరువుకు తాత్విక పునాదిని కల్పించి నాయకుడిగా మేఘుడు, నాయికగా భూమి అంటే రాయలసీమను ప్రతీకలుగా సృష్టించాడు. కడపజిల్లా రాయచోటి తాటాకాలో బహుదా నది తీరాన పంచరాత్నాలు అనే ఐదుపల్లెల్లో ఒక పల్లె కథా స్థలం.రాయలసీమ కరువుకు ఈ కావ్యంలో ఒక చమత్కారాన్ని సృష్టించాడు నారాయణరెడ్డి.

రాయలసీమ ప్రజలు శ్రీశైలమల్లన్నను, శేషాచలపతి వెంకన్నను శ్రీకాళహస్తులకు మోక్షమిచ్చిన శివుణ్ణి, కంచి వరద స్వామిని పూజించి భోగాధిపతి అయిన ఇంద్రుణ్ణి మరచిపోయాడట. అందుకు కోపగించిన ఇంద్రుడు దత్తమండల వాసులు మత్తులగుచు నన్ను నమరేశు నెన్నరఎన్నడైన అని సస్యవృద్ధికి వర్షంబు చాలతోడు వానలేకున్న నుడుగును వారి మదము అని నిర్ణయించాడు. మేఘాలను పిలిచి రాయలసీమ ప్రజలకు చిన్న చినుకైన పడకుండ

చేయవలయు అని ఆజ్ఞాపించాడు.కరువు కాలంలో మానవ ప్రవర్తననూ, మానవ సంబంధాలను తలకిందులు కావటాన్ని నారాయణరెడ్డి చిత్రించాడు.

భోజన సమయానికి అభాగతులు వస్తే(అతిదులు)తనతోపాటు భోజనం పెట్టే గృహస్తు తప్పించుకున్నాడు. తనతో పని ఉండి వచ్చేవారికి ఆకలి తీర్చే అలవాటున్న మర్యాదస్తుడు తొలగిపోయాడు స్త్రీలు తరతరాలుగా సేకరించుకున్న ఆభరణాలు దినవెచ్చము కోసం దారి ఖర్చుల కోసంమూ తెగనమ్ముకోవలసివచ్చింది. త్యాగగుణం మీద కరువు దెబ్బతీసింది. భార్యాభర్తల మధ్య ఉండాల్సిన మాధుర్యాన్ని కూడా కరువు కలుషితం చేసింది.

కొప్పున ముడువంగ కుసుమముల్ కొనలేక
కులకాంత కుందినఁ గుందెనొకడు
కేశవ సంస్కర తైలాశక శక్తయై
ఇల్లాలు నేడ్చింన నేడ్చనొకడు
పసుపు కుంకుమ కొన పైకమ్ములేమికై
వల్లభవగచిన వగచెనొకడు
గాజులు తొడుగగా కాసులు లేనిదై
తెఅవచింతింప చింతించెనొకడు

ఇలా మంగళ ప్రదమైన సుమంగళీ చిహ్నాలను భార్యలు కొనలేక కరువు కాలంలో ఏడ్చితే నిస్సహాయులైన భర్తలు కూడా ఏడ్చారట. కలలో కూడా భర్తను నొప్పించని భార్యలు కరువు ప్రభావంచి భర్తల పట్ల కటువుగా ప్రవర్తించటం ప్రారంభించారట. చెరువులు తిండిలేక ఎండిపోయిన స్త్రీ ముఖంలాగా, బావులు క్షయరోగంతో పీక్కుపోయిన యువతుల కళ్ళలాగా ఉన్నాయట పంట పొలాలు సర్వస్వమూ దోపిడీ అయిపోయిన ఇళ్ళలాగా, ఇలా హృదయ విదారకంగా సాగిన ఈకావ్యంలో చివరవాన రావడంవల్ల పంటపొలాలూ,రైతుల జీవితాలూ చిగురిస్తాయి.

కరువు గురించి, కరువు కారణాల గురించి, ఫలితాలను గురించి ఇద్దరు మిత్రుల మధ్య జరిగిన చర్చ రూపంలో కథనం ఉంటుంది. శ్రమ జీవన సౌందర్యం ఇచ్చే ఆత్మసంతృప్తి, ఇతరులకు తల వంచకుండా జీవించే బతుకు ఇచ్చే ఆత్మగౌరవం మహోన్నతమైనవని కవి ప్రబోధించటంలో రాయలసీమ రైతు కావ్యం ముగుస్తుంది.

**“రామిరెడ్డి”మద్ది శేషశర్మ:**కరువు ప్రసక్తి లేకపోయినా రాయలసీమ గ్రామాలలోని ఫ్యాదలిజం గురించి వచ్చిన సంప్రదాయ ఛందోబద్ధ కావ్యం కుంటి మద్ది శేషశర్మ “రామిరెడ్డి”

**పెన్నేటిపాట విద్వాన్ విశ్వం :**

రాయలసీమకు ప్రాతినిధ్యం కావ్యం పెన్నేటిపాట రాయలసీమ గతవైభవంతో ప్రారంభమవుతుంది. గతించిన కథను పక్కకు పెట్టి వినిపింతునింకరాయుట మా కన్నీటి /కోచిగొంతుల కిన్నెరమీటుకొనుచు /కోటిగుండెల కంజి కట్టుకొనుచు అని వర్తమాన పరిస్థితిని తెలియచేస్తాడు.

శుకపిక శారికారవరుచుల్ వినిపింపవు గూబమూల్గులో
క్కొక తరి గుండె వీల్చును. దిగుల్ వడజేయును తీతువుల్ సమ
త్సుక వృకజంబుకమ్ములు మతుల్ సెడగుయ్యిడు వల్లకాడుపె
న్నకిరుగట్టులందు పులినస్థలి పుర్రెలు పండు మెందుగన్

పెన్నేటి గట్ల ప్రజలను పెట్టిన బాధల్ని ఇందులోతెలిపాడు.

నారపరెడ్డి సంపద హారతి కర్పూరం లాగా కరిగిపోతుంది. నారపరెడ్డి నీ పేరే బంగారుకడ్డిర అన్నవారే బాకీలు తీర్చడం వలన సంపదమొత్తం పోతుంది. ఊరి పిల్లలు కూడా నారపరెడ్డిని దివాలరెడ్డి అని గెలిచేయటం ప్రారంభించారు.

నారపరెడ్డి నాపప్పయ్యను
ఊరిమోతుబరీ ఉప్పరి అయ్యను

అవమానంలో భార్య ఉరిపోసుకొని చనిపోతే, గుండెచెదిరి నారపరెడ్డి చనిపోతాడు. వారి కొడుకే రంగారెడ్డి రండయ్యాడు.రంగడు ఎన్నో బడ బాగ్నులను తన గుండెలో దాచు కుంటూ జీవనం సాగించాడు. ఒకప్పుడు పెదవాళ్ళు కట్టెలు కొట్టి తెచ్చి అమ్మి పొట్టపోసుకునేవారు. బలసకాయలు, రేణుగాయలు, చింతకాయలు అమ్ముకొని నాలుగ కాసులు సంపాదించేవారు. నేడు అడవి స్వార్థానికి బలై అదిపలచబడిపోయింది.దీనికి తోడు వేయేండ్లకొక్క వానకదా? అక్కడ మాత్రమెట్లు గరకైనా పుట్టు? ఏ పాత చెట్టుకు గానీ చివురేదీ? పచ్చనలు తాటల్ తీసినా చూడమే దొరికిన గడ్డీగాదం కోసుకొని గోగుపగ్గం మోపుకట్టుకొని వచ్చాడు రంగన్న.ఈ విధంగా పెన్నేటిపాట విద్వాన్ విశ్వం రాయలసీమ ప్రాంతప్రజల దుర్భర పరిస్థతులను తెలిపారు.

**“అనిల సందేశము” పాలా వెంకట సుబ్బయ్య:**

రాసిన రాయలసీమ కరువు ఆధారం చేసుకొని “మిత్స్” సృష్టించటంఅన్న పద్య కావ్యంలో కూడా కనిపిస్తుంది. అందులోని కావ్య శిల్పం కూడా మేఘదూతములోని ఉన్నదే. “అనిల సందేశము” రాయలసీమ కరువుకు అద్దం పట్టిన సాంప్రదాయిక ఛందోబద్ధకావ్యం ఆ సందేశంలోని ఒక పద్యం

కోరూనుకోట్లు నాకొమరులు నిలుపున
గూలిపోయి రనుమ, కూడులేక
లక్షపలక్షలు భిక్షాధికారులై
దుఖానఁగుములుచు దూలిరనుమ,
వేలకువేలు వస్త్రాలకు హీనులై
చింపిపాతల నైఁగై నేసి రనుమ
పచ్చని వల్వ నిప్పచ్చరంబునాదు
దయితము మాలిన్యధామయనుమ
నిలిచి కనువిచ్చి ఒకనాదు నిందుకూర్మి
జూడతలవెట్టి ప్రేమంపుఁజుట్టమవయి
సత్వరంబు రాకున్న సర్వ సృష్టి
కాలసర్వ విషజ్వాలగ్రాగుననుమ

ఇలా చాలామంది సాంప్రదాయ కవులు అలంకార శాస్త్ర నిబంధనలను అతిక్రమించి రాయలసీమ జీవితంలోని విషాదాన్ని కావ్యవస్తువుగా స్వీకరించారు.

పుట్టపర్తి,బెళ్ళూరి ప్రారంభించిన స్థానిక చైతన్య కవిత్వ భైరవురెడ్డి, రెడ్డి నారాయణరెడ్డి, కుంటిమద్ది శేషశర్మ, పాలా వెంకటసుబ్బయ్య , కల్లూరి అహోబల రావు మొదలైనకవులలో ఒక నిశ్చితరూపాన్ని సంతరించుకుంది.

**"మళ్లీ నన్ను మాతృగర్భంలోకి వెళ్లనివ్వండి"-ప్రేంచంద్:**రాయలసీమ జీవితంలోని విషాదాన్ని పట్టుకుని దాని తీవ్రతను సమాజానికి అందించిన కవుల్లో ప్రేమ చంద్ ఒకడు."**మళ్లీ నన్ను మాతృగర్భంలోకి వెళ్లనివ్వండి"**అన్న కవితలో "జీవితం రుణగ్రస్తమైన చోట మధురస్వప్నాలకు ఆస్కారం లేదని" స్పష్టంగా చెప్పాడు.

పాలక వర్గాలు సృష్టిస్తున్న
రంగు రంగుల ప్రపంచం నాకుఅక్కరలేదు
అంగరక కుజ గ్రహాంతర చిరునామాలు అక్కరలేదు
అస్తిత్వ రాహిత్యాంతో భయ విహ్వాలాల మధ్య
నక్షత్రయుద్ధ ఆధిపత్యాలు అక్కరలేదు

అని చెబుతూ **"గుక్కెడు మంచినీళ్ళు కావాలి"**అన్నారుగౌతమీకృష్ణవేణులుసాగరంలోపడి ఆత్మహత్య చేసుకుంటున్నా రాయలసీమకు గుక్కెడు నీరులేక పోవటాన్ని జిజ్ఞాసువుల దృష్టికి తెచ్చాడు. అందుచేతనే రాయలసీమ అంతటా అనంతక్షామ సంగ్రామము నేలతల్లి తనువంతటా చిల్లులు పోవడమా బాంబులతో బంతులాటలూ, కుత్తుకలు ఉత్తరించుకోవటాలూ నిత్యకృత్యాలైపోయాయి.

**సంఘటిత స్పర్శ-రఘుబాబు :**

సంఘటిత స్పర్శ అన్న పేరుతో రాయలసీమ ఆర్తిని దీర్ఘకావ్యంగా మలచిన రఘుబాబు
క్షామక్షేత్రాల్లో ప్రతిఫలిస్తున్న నిరీక్షణ
సమాధానాలు రానిప్రశ్నల ఎడారి నిరీక్షణ

పైన చెప్పిన దీర్ఘ కావ్యాలే కాకుండా రాయలసీమ జీవితా హృదయ ద్రావకంగా వర్ణించిన కవులు ఎందరో ఉన్నారు. వీళ్ళకు నీళ్ళకూ నాగరికతకూ మధ్య ఉన్న అవినాభావ సంబంధం తెలుసు

**ఎస్.మునిసుందరంకవిత:**

"నాగరితలు నీళ్ళలోనే ప్రవహిస్తాయి/చరిత్రను ఏటి అలలే రాస్తాయి"

అంటాడు సీనియర్ కవి ఎస్.మునిసుందరం.

**గోపిని కరుణాకర్:**

రాయలసీమలో బతుకు శిధిలం కావటాన్ని గోపిని కరుణాకర్ ఇలా కవిత్వీకరించాడు.

సేద్యం జూదమైపోయింది /మీ అమ్మమెడలోని తాళి బొట్టు
పసుపుకొమ్మయింది/ నీ చెల్లిలి చెవుల్లోనికమ్మలు/ జొన్నబెండులయ్యాయి
నీ తమ్ముడు బడిమాని/బట్టిలో కాలే ఇటికైపాయ నువ్వేమో హోటల్లో ఎంగిలి కంచమై పోతివి
దేశానికి పట్టెడన్నంపెట్టిన మీతాత/ తుంట బీడీలు అడుక్కుంటు బస్టాండులో బిచ్చగాడైపాయ

ఈ సీమలో మానవ సంబంధాలను కరువు ఇలా ధ్వంసం చేసింది.

**సన్నపురెడ్డి వెంకటరెడ్డి**: రాయలసీమ రైతులు వానచుక్కకోలం నిరీక్షించటాన్ని సన్నపురెడ్డి ఇలా చెప్పారు.

"ఎన్ని సార్లు/జలరేఖల్ని లెక్కకట్టే ముసలాళ్ళముందు
బీడిముక్కలమై/మినుకు మినుకు మన్నామని!
ముద్దముద్దగా తడిపి/మంచాన్ని ఇంట్లోకి మార్పించేవానకోసం
వడిగాపులు కాశాయని"

అంటూనే ప్రజల నిరాశ ఎంతహృదయ విదారకంగా ఉందో కూడా సూచించాడు.

ఈ సీమ ఎడారిగా మారినా బావుందు/రాని వసంత కోసం ఎదురు చూస్తూ

క్షణక్షణం చావకుండా ఉండేందుకు/రాదని తెలిసిన దానికోలం నిరీక్షించటం

రాయలసీమ జీవితం విషాదం/గుక్కెడు నీళ్ళకు కరువే కానీ

పడికిళ్ళకు కరువులేదే

నీటి కరువును గురించి కరువును గురించిన, మాత్రమే కాకుండా సీమ రాజకీయ జీవితంలోని ప్రత్యేకతను గురించి కూడా చాలా మంది కవితలు రాశారు.

**రాచపాళెం చంద్ర శేఖర్ రెడ్డి :**

ఎంతోపరిశోధన చేసి “కరువు కాటకాల కన్నీటి సీమ – నేటి రాయలసీమ” కరువు జిల్లాలో కొత్తపాలెగాళ్ళు వంటి గ్రంథాలను ప్రచురించిన విప్లవోద్యమాసంస్థలూ, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కు సంఘమూ ఈలోగా రాయలసీమ సమస్యలమీద చూపవలసిన శ్రద్ధ చూపలేదు. రాయలసీమ కవులు ప్రజాజీవన శైథిల్యానికి మూడు కారణాలు గుర్తిస్తారఅని దస్తగిరి చెప్పినట్టు “అనావృష్టి అకాలవృష్టి, రాజకీయ సంకుచిత దృష్టి” రాయలసీమ జీవితానికి సంబంధించిన అన్ని అంశాలనూ కవిత్వీకరించిన పద్యం రాచపాళెం రాసిన పరాధీన సీమ.

విత్తనాలు చల్లినా /మొలిచేది కొడవళ్ళు, గొడ్డళ్ళు

కొడవళ్ళు కర చాలనానికి /తాళిబొట్లు తెగటంకనిపించదు.

రాయలసీమలో ప్రజల జీవితాలు నీటిబుడగలు, పేలుతున్న బాంబులు, తెగుతున్న పేగులు. అందుచేత ఇక్కడ ఎవరి జీవితమూ వాడి సొంతకాదని చెప్పాడు.

**“అనంతపురం” సింగమనేని నారాయణ:**

రాయలసీమలో ఆధునిక కవిత్వం గురించి కప్పుతూ “అనంతపురం” అన్న పద్యంలో సింగమనేని నారాయణ ఈ విధంగా చెప్పారు. విత్తనాన్ని మొలకెత్తించే రైతు, ఒక్కచిక్కిన ఎద్దు, వాన చినుకుకోసం ఎదురు చూసే వేరుశనగ మొక్క,వలస బాపలోపయనించి బాలింతా,ఆత్మహత్యల ఆర్తనాదమూ మాత్రమే కవితా వస్తువు కాగలవు.ఇక్కడ కవిత్వంలలితంగా,సుకుమారంగాఉండదు.ఇక్కడ కవిత్వమొక విస్ఫోటనం.అదితన్నుధ్వంసించేవాల్లనెవరినైనాఅతణ్ణి క్షమించదు.ఇక్కడి కవిత్వంమందుపాతరల విస్ఫోటనానికి సానుభూతి ప్రకటించదు.

సింహావలోకన ప్రాయంగా ఆలోచిస్తే కవిత్వంలో రాయలసీమ చైతన్యం రాళ్ళపల్లి పెనుగొండ పాటలో ప్రారంభమైంది. పెనుగొండలక్ష్మీ పెనుగొండ పాటతోని గతవైభవకీర్తి గాన సంప్రదాయం నుంచి కొద్దిగా జరిగిన సమాకాలీన దైన్యాన్ని చూపింది. మేఘదూతంలో రాయలసీమ జీవితంలోని వైవిద్యానికీ పలుకుబడికీ అద్దం పట్టింది. 1949 –52 సంవత్సరాల మధ్య వచ్చిన గంజికరువే ఇతివృత్తంగా వచ్చిన కావ్యం రాయలసీమరైతు. మన్నవ భాస్కర నాయందు రాసిన శ్వేద సూర్యోదయం, కరణ బాలసుబ్రహ్మణ్యం పిళ్ళె రాసిన ఒక రాఘవరెడ్డి కథ అన్న పద్యకావ్యాలలో రాయలసీమ జీవిత వర్ణనలు కనిపిస్తాయి.

**ఉపయుక్త గ్రంథ సూచిక:**

1.వొరుపు–సం.ఆచార్యరాచపాలెంచంద్రశేఖరెడ్డి–అనంతపురంప్రచురణలు

2.అధునికతెలుగుసాహిత్యంలోరాయలసీమచైత్యన్యం–మదనపల్లె

3.రాయలసీమరచయితలచరిత్ర

4.అవగాహన–ఆచార్యతుమ్మలరామకృష్ణ–చంద్రకలాపబ్లికేషన్స్హైదరబాద్

5.ప్రాచీనతెలుగుసాహిత్యంకరువుప్రభావచిత్రణ–డా.జి.వి.రమణ–హైదరబాద్కేంద్రీయవిశ్వవిద్యాలయం